# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 313, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 25 - జనవరి - 2025


## ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా భారత్..

### ప్రపంచ నలుమూలల నుంచి పోటెత్తుతున్న విదేశీ పర్యాటకులు!

వివరాలు 2లో..



ప్రయాగ్‌రాజ్ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళకు దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. దేశంలోని మతపరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు యేటా మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల నుంచి దేశంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాకు తరలి వస్తున్న పర్యాటకుల్లో 21.4 శాతం పెరుగుదల కనిపిస్తుంది. ప్రముఖ వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫాం అట్లీస్ నివేదికల ప్రకారం.. దాదాపు 48 శాతం ఆధ్యాత్మిక ప్రయాణ వీసా అప్లికేషన్లు మహా కుంభ్ వంటి పెద్ద ఈవెంట్‌లు, తీర్థయాత్రలకు లింక్ చేసినట్లు వెల్లడించింది.

## కశ్మీర్‌లోని రాజౌరీలో అంతుచిక్కని వ్యాధి..

### మృతుల శరీరాల్లో కాడ్మియం ఆనవాళ్లు

వివరాలు 2లో..



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో అంతుచిక్కని వ్యాధి ప్రబలుతున్నది. దీంతో గత కొన్ని రోజుల నుంచి ఆ రహస్య వ్యాధి వల్ల సుమారు 17 మంది మరణించారు. బదాల్ గ్రామంలో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం స్టడీ చేస్తున్నది. అయితే ఆ అజ్ఞాత శత్రువు ఆనవాళ్లను గుర్తించే పనిలో ప్రభుత్వం ఉంది. డిసెంబర్ ఏడవ తేదీ నుంచి బదాల్ గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో అయిదు మంది పరిస్థితి విషమంగా ఉన్నది. బాధితులు న్యూరో సంబంధిత లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఆ పేషెంట్లలో కేంద్ర నాడీ వ్యవస్థతో పాటు మెదడు కూడా డ్యామేజ్ అవుతున్నట్లు పసికట్టారు. మిగతా..2లో

## బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన

# లోకేశ్ దావోస్ పర్యటన

### ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో 30 మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి భేటీ

- డబ్ల్యూఈఎఫ్ వేదికపై ఆంధ్రప్రదేశ్ అంతరంగాన్ని ఆవిష్కరించిన యువగళం
- 30మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు
- 8 రౌండ్ టేబుల్ సమావేశాలు, 9మంది అంతర్జాతీయ నిపుణులతో చర్చలు
- విజయవంతంగా పర్యటన ముగించుకొని రాష్ట్రానికి బయలుదేరిన యువనేత


వివరాలు 2లో..

అమరావతి : బ్రాండ్ ఏపీ పునరుద్ధరణే లక్ష్యంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికపై యువనేత, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ గళాన్ని వినిపించారు. దావోస్ లో విజయవంతంగా తన పర్యటన పూర్తి చేసుకుని నేడు స్వదేశానికి బయలుదేరారు. దావోస్ వేదికగా నాలుగు రోజులపాటు జరిగిన మిగతా..2లో

## దిల్ రాజు ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు



నాలుగు రోజులుగా దిల్ రాజు నివాసంలో ఐటీ సోదాలు

దిల్ రాజు కూతురు నివాసంలో కూడా డాక్యుమెంట్ల పరిశీలన

లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తున్న ఐటీ అధికారులు

## ట్రంప్ ఆదేశాలతో 500 మందికి పైగా అరెస్ట్



అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం

వందల మందిని డిపోర్ట్ చేసిన అమెరికా పోలీసులు

వీరంతా నేరాలు, మాదకద్రవ్యాల రవాణా కేసుల్లో నిందితులే!

## మంత్రి ఉత్తమ్ కు తప్పిన ప్రమాదం



జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళుతుండగా యాక్సిడెంట్

మంత్రి కాన్వాయ్ లో ఒకదానికొకటి ఢీ కొన్న వాహనాలు

ఉత్తమ్ కు మంత్రి కోమటి రెడ్డి ఫోన్ కాల్

## ఉద్యోగులకు డీఏ - రైతు భరోసా

# అమలు ముహూర్తం ఫిక్స్..!!

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తోంది

ఏపీ కేబినెట్ భేటీ ఏపీ మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఖరారైంది

ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనతో పాటుగా ఏపీలో పెట్టుబడుల పైన జరిగిన చర్చల గురించి వివరించే అవకాశం ఉంది

ఫిబ్రవరి 6న సచివాలయంలో జరిగే భేటీలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు

కేంద్రం 8వ పీఆర్సీ కమిషన్ పై నిర్ణయం తీసుకోవటం తో ఏపీ ప్రభుత్వం పైన ఒత్తిడి పెరుగుతోంది




2లో

అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తోంది. ఫిబ్రవరి 6న ఏపీ మంత్రివర్గ సమావేశం జరగ నుంది. ఈ భేటీలో ఎన్నికల హామీలతో పాటుగా పాలనా పరంగా కొత్త నిర్ణయాలకు ఆమోద ముద్ర వేయ నున్నారు. అందులో భాగంగా ఈ సారి సమావేశంలో ఉద్యోగుల అంశాల పైన మిగతా..2లో

## ఉత్తరాంధ్ర నుంచే శ్రీకారం చుట్టనున్న జగన్



అమరావతి : వైసీపీ అధినేత జగన్ జిల్లాల టూర్ కి రంగం సిద్ధం అవుతోంది. సంక్రాంతి పండుగ ముందు ఆయన లండన్ కి బయలుదేరి వెళ్ళారు. అక్కడ ఆయన తన చిన్న కుమార్తె డిగ్రీ పట్టా ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలా కొన్ని రోజుల పాటు కుటుంబంతో ఉల్లాసంగా గడిపి ఈ నెలాఖరుకు ఏపీకి తిరిగి వస్తున్నారు. జగన్ గతంలో చెప్పినట్లుగానే ఫిబ్రవరి తొలి వారం నుంచి జిల్లాల పర్యటనలు చేపడతారని పార్టీ వర్గాలు తెలిపాయి. జగన్ ప్రతీ బుధవారం జిల్లా పర్యటనలు పెట్టుకుంటారు. శుక్రవారం వరకూ ఆయన మూడు రోజుల పాటు అక్కడే బస చేస్తారు. అలా ప్రతీ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం కార్యకర్తలు నాయకులతో ఆయన భేటీ అవుతారు. వారి నుంచి మొత్తం విషయాలను గ్రహిస్తారు. క్షేత్ర స్థాయిలో పార్టీ ఎలా ఉంది మిగతా..2లో

## సెక్యూరిటీ లేకుండా అమరావతిలో నారా భువనేశ్వరి పర్యటన..



రాజధాని అమరావతిలో నారా భువనేశ్వరి సందర్శన ఆసక్తిని కలిగిస్తోంది. వెలగపూడి రెవెన్యూ పరిధిలో తన నివాసానికి చంద్రబాబు గతంలో కొనుగోలు చేసిన 25 వేల చదరపు గజాల స్థలాన్ని పరిశీలించేందుకు ఆమె నిన్న సాయంత్రం అమరావతి లో పర్యటించారు. త్వరలోనే అక్కడ నివాసాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని గతంలోనే ముఖ్యమంత్రి అనేక సార్లు తెలిపారు. ఆ స్థలాన్ని తన కుటుంబసభ్యులే కొనుగోలు చేశారని, ఆ నిర్మాణ బాధ్యతలను కూడా భువనేశ్వరి నే చూస్తారని పలు సందర్భాలలో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ నేపధ్యంలో సాదాసీదాగా, ప్రత్యేక భద్రత లేకుండా వచ్చిన భువనేశ్వరి మిగతా..2లో




## మీర్‌పేటలో భార్య హత్య...

### వెబ్ సిరీస్‌లో చూసి ముక్కలుగా నరికాడు!

- మరో మహిళతో ఉండేందుకే భార్యను హత్య చేసిన గురుమూర్తి
- సంక్రాంతికి పిల్లలను తన సోదరి ఇంటికి పంపించి హత్య
- ఆరు నెలల క్రితం చూసిన వెబ్ సిరీస్‌లో ఉన్నట్లుగా ముక్కలుగా నరికేశాడు

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మీర్‌పేటలో భార్యను హత్య చేసిన కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. నిందితుడు గురుమూర్తి మరో మహిళతో కలిసి ఉండేందుకే తన భార్యను హత్య చేసినట్లుగా పోలీసుల విచారణలో వెల్లడైంది.

## ఆ పెట్టుబడుల ద్వారా 75 వేల వరకు ఉద్యోగాలు: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2లో

- గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదని విమర్శ
- బీఆర్ఎస్ ఆత్మపరిశీలన చేసుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్
- ప్రజలను మభ్యపెట్టడం, ఆచరణ సాధ్యం కాని హామీలివ్వడమే బీఆర్ఎస్ పని అని మండిపాటు

# గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

- గ్రామాల్లో రోడ్లు, సదుపాయాల
- కల్పనకు రూ.2,773 కోట్ల మంజూరు
- ఇప్పటికే రూ.2682 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా 85శాతం గ్రామ సభలు పూర్తి
- 2279 పంచాయతీల్లో గ్రామసభలు



హైదరాబాద్ : గ్రామీణాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. గ్రామీణాభివృద్ధికి నిధులు మం జూరు చేసిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను ,ప్రజా భవన్‌లో కలిసి పూల మొక్క అందచేసి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మిగతా..2లో

## ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా భారత్..
## ప్రపంచ నలుమూలల నుంచి పోటెత్తుతున్న విదేశీ పర్యాటకులు!

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మహా కుంభమేళా.. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటి. 42 మిలియన్ల మంది యాత్రికులు కుంభ్ మేళాకు వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం దేశీయ, అంతర్జాతీయ సందర్శకులకు, భక్తులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో %ఖా, ఖఖ% వంటి దేశాల నుంచి కూడా ఆధ్యాత్మిక పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66% మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, అర్థవంతమైన ఈవెంట్ల కోసం ఎక్కువ మంది యువత సెలవులను కేటాయిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో కనిపించిన ఈ కొత్త ట్రెండ్.. గ్రూప్ ట్రావెల్ పట్ల ఆసక్తిని పెంచుతోంది. సమూహ ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఇన్‌బౌండ్ ప్రయాణం కోసం ఏకంగా అప్లికేషన్లు 35 శాతం పెరిగాయట. గ్రూప్ టూరిజంలో భాగంగా పర్యాటకులు పవిత్ర ప్రదేశాలను సందర్శించినప్పుడు.. అక్కడి ఆచారాలలో పాల్గొనేందుకు అసక్తి చూసుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆధ్యాత్మిక పర్యాటకం గత కొన్నేళ్లుగా బాగా పుంజుకుంది. వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూతులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక డిస్టినేషన్‌గా మారనుంది.

## కశ్మీర్‌లోని రాజౌరీలో అంతుచిక్కని వ్యాధి..
## మృతుల శరీరాల్లో కాడ్మియం ఆనవాళ్లు

మొదటి పేజి తరువాయి

మృతులతో కాంటాక్టులోకి వచ్చిన సుమారు 300 మందిని క్వారెంటైన్ చేశారు. రాజౌరీలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వాళ్లను క్వారెంటైన్ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కనిపించని శత్రువుతో యుద్ధం జరుగుతున్నట్లు స్థానిక డాక్టర్లు తెలిపారు. సంక్షోభాన్ని ఎదుర్కొనే రీతిలో చర్యలు తీసుకుంటున్నట్లు రాజౌరీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అమర్‌జీత్ సింగ్ భాటియా తెలిపారు. ప్రభావిత ప్రాంతాన్ని మాస్క్ లేకుండా విజిట్ చేశానని, తనకు ఎటువంటి అనారోగ్యం కలగలేదని డాక్టర్ భాటియా స్పష్టం చేశారు. వైరల్, బ్యాక్టీరియా, ప్రోటోజోవా, జూనాటిక్ సంక్రమణలు జరగడంలేదన్నారు. స్థానికులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. మృతుల శరీరాల్లో కాడ్మియం ఆనవాళ్లు ఉన్నట్లు ప్రాథమిక అంచనా ద్వారా తెలుస్తోందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. లక్నోలోని టాక్సికాలజీ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన పరీక్షల్లో.. మృతుల శరీరాల్లో కాడ్మియం ఉన్నట్లు గుర్తించామన్నారు. అయితే వారి శరీరాల్లోకి కాడ్మియం మూలకం ఎలా ఎంటరైందన్న కోణంలో విచారణ సాగుతోందన్నారు. కాడ్మియం చాలా విషపూరితమైన ఖనిజం. ఒకవేళ దాన్ని కడుపులోకి తీసుకున్నా.. లేక పీల్చినా.. దాని వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయి. కలుషిత గాలి, ఆహారం, నీటి వల్ల కాడ్మియం శరీరంలోకి వచ్చే ఛాన్సు ఉన్నది.

## దిల్ రాజు ఇంట్లో కీలక పత్రాలను
## స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు

హైదరాబాద్ : సినీ పరిశ్రమకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న అతి పెద్ద చర్చ ఏమిటంటే... ఫేక్ కలెక్షన్స్! మా సినిమాకు వందల కోట్లు వచ్చాయంటూ మేకర్స్ సోషల్ మీడియాలో ప్రకటిస్తున్నారు. ఈ కలెక్షన్స్ నిజమేనా అనేదానిపై స్పష్టత ఉండడంలేదు. ఈ క్రమంలో ఐటీ అధికారులు టాలీవుడ్ ప్రముఖులపై పడ్డారు. కలెక్షన్లు ఎంత వచ్చాయి? దానికి తగ్గట్టుగా లెక్కలు చూపించారా? అనే కోణంలో రెయిడ్స్ చేస్తున్నారు. గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాల నిర్మాత దిల్ రాజు నివాసం, కార్యాలయంలో వారు సోదాలు జరిపారు. నాలుగు రోజుల ఐటీ సోదాల్లో దిల్ రాజుకు సంబంధించిన పలు కీలక అంశాలను ఐటీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. ఆయన ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ టీమ్ ప్రస్తుతం లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తున్నట్టు సమాచారం. దిల్ రాజు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో కూడా డాక్యుమెంట్లను అధికారులు వెరిఫై చేస్తున్నారు. అటు, పుష్ప-2 సినిమాకు సంబంధించి రూ. 1,800 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్టు మేకర్స్ ప్రకటించారు. కానీ దానికి తగినట్టుగా పన్నుల చెల్లింపులు జరిగినట్టు ఐటీ అధికారులు గుర్తించారు. నాలుగు రోజులుగా 18 ప్రదేశాల్లో ఐటీ అధికారులు 55 బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు.

## ట్రంప్ ఆదేశాలతో 500 మందికి పైగా అరెస్ట్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 100కు పైగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం చేసిన డొనాల్డ్ ట్రంప్ తన నాలుగేళ్ల పాలన ఎలా ఉండబోతోందో స్పష్టంగా వెల్లడించారు. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిపై ఉక్కుపాదం మోపుతామనేది ఆయన ఆర్డర్లలో ఒకటి. దానికి తగినట్టుగానే ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా వ్యాప్తంగా 500 మందికి పైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వందల మందిని అమెరికా నుంచి డిపోర్ట్ చేశారు. ఈ విషయాన్ని వైట్ హౌస్ మీడియా సెక్రటరీ కరోలిన్ లెవిట్ వెల్లడించారు. ట్రంప్ బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు 538 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశారు. వీరంతా లైంగిక నేరాలు, మాదకద్రవ్యాల రవాణా, ఉగ్రవాదం తదితర కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ట్రంప్ ప్రసంగిస్తూ... గత నాలుగేళ్లలో (బైడెన్ ప్రభుత్వంలో) అక్రమ వలసదారులు పోటెత్తారని చెప్పారు. లక్షలాది మంది సరైన పత్రాలు లేకుండానే దేశంలోకి చొరబడ్డారని తెలిపారు. వీరంతా దేశ భద్రతకు, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారని చెప్పారు. వలసదారుల కట్టడికి గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మంత్రి ఉత్తమ్ కు తప్పిన ప్రమాదం

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. మంత్రి ప్రయాణిస్తున్న కాన్వాయ్ లో వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. దీంతో ఎనిమిది కార్ల ముందుభాగాలు దెబ్బతిన్నాయి. అయితే, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసి మరో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కు ఫోన్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నుంచి జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు బయలుదేరారు. ఈ క్రమంలో గరిడేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చూసి మంత్రి.. కారు ఆపాలని సూచించడంతో డ్రైవర్ బ్రేక్ వేశాడు. మంత్రి కారు సడెన్ గా ఆగడంతో కాన్వాయ్ లో ఉన్న మిగతా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. దీంతో కాన్వాయ్ లోని ఎనిమిది కార్లు ముందు బాగంలో స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాన్వాయ్ లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ తిరిగి బయలుదేరారు. పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ విషయం తెలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ చేయగా.. తనతో పాటు ఎవరికీ ఏమీ కాలేదని, అంతా బాగుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

## ఉత్తరాంధ్రా నుంచే
## శ్రీకారం చుట్టనున్న జగన్

మొదటి పేజి తరువాయి



అన్నదే జగన్ ఈ సందర్భంగా వాకబు చేస్తారని అంటున్నారు. ఈ పర్యటనల ముఖ్య ఉద్దేశ్యం పార్టీని పునరుత్తేజం చేయడమే అని అంటున్నారు. దాంతో జగన్ పర్యటనలు జనాల కంటే కూడా ఎక్కువగా పార్టీ జనాలకే ఉద్దేశించి సాగుతాయని అంటున్నారు. మరో వైపు చూస్తే వైసీపీ నుంచి ఎంతో మంది నేతలు ఇటీవల కాలంలో బయటకు వెళ్ళిపోతున్నారు. వారి ప్లేస్ లో కొత్త వారికి చాన్స్ ఇవ్వాలని చూస్తున్నారు. అలాగే యూత్ కి ప్రయారిటీ అని పెట్టుకున్నారు. అలాగే పార్టీలో పనిచేయని వారి విషయంలోనూ ఒకసారి చెప్పి చూసి సీరియస్ గానే రియాక్టు కావాలని అధినాయకత్వం భావిస్తోందిట. నాయకులు జనం నుంచి తయారు అవుతారని పార్టీ పట్ల జనంలో ఆదరణ ఉంటే మళ్ళీ కొత్త నాయకత్వంతో దూసుకుని పోవచ్చు అన్న ఆలోచనతోనే పార్టీ పెద్దలు ఉన్నారని అంటున్నారు. ఇదిలా ఉంటే జగన్ జిల్లాల పర్యటనలు మొత్తం 26 కొత్త జిల్లాలలో సాగుతాయని అంటున్నారు. ఇక జగన్ ఈసారి ఉత్తరాంధ్ర సెంటిమెంట్ ని ఫాలో అవుతారని అంటున్నారు. దాంతో పాటుగా పార్టీ 2024 ఎన్నికల్లో బాగా నష్టపోయింది కాబట్టి ఉత్తరాంధ్ర నుంచి రంగం సిద్ధం చేసుకుంటేనే గాడిలో పడుతుంది అని భావిస్తున్నారుట. ఉత్తరాంధ్రాలోని శ్రీకాకుళం జిల్లా నుంచి జగన్ పర్యటనలు ఉంటాయని చెబుతున్నారు. తొందరలోనే యాక్షన్ ప్లాన్ తో సహా అన్నీ ప్రకటించేందుకు వైసీపీ అధినాయకత్వం సన్నాహాలు చేస్తోంది. ఉత్తరాంధ్రాలో ఇపుడు కూటమి హవా గట్టిగానే ఉంది. దాంతో పాటు వైసీపీకి కేవలం రెండు అసెంబ్లీ సీట్లు మాత్రమే దక్కాయి. దాంతో ఫ్యాన్ పార్టీ రిపేర్లు ఇక్కడ నుంచే మొదలుపెట్టాలని అధినేత భావించారు అని అంటున్నారు. చూడాలి మరి ఉత్తరాంధ్ర జగన్ కి ఏ విధంగా హుషార్ తెప్పిస్తుందో.

# బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన లోకేశ్ దావోస్ పర్యటన

మొదటి పేజి తరువాయి



ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో 30 మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి భేటీ అయ్యారు. తొలిరోజున స్విట్జర్లాండ్ పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పోరా సమావేశాలకు హాజరై రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తూనే మరోవైపు 8 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై తమ గళాన్ని వినిపించారు. వివిధరంగాలకు చెందిన 9 మంది అంతర్జాతీయ నిపుణులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రకటించిన ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అమలు చేస్తున్న ప్రోత్సహకాలు, పరిశ్రమలకు అనువైన పర్యావరణ వ్యవస్థ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యతలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు పారిశ్రామికవేత్తలకు వివరించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీ ఏవిధంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందో ప్రత్యక్షంగా వివరించారు.

అనుక్షణం ఏపీ బ్రాండింగ్ పైనే దృష్టి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, మిట్టల్ గ్రూప్ అధినేత లక్ష్మీ మిట్టల్ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలసి పారిశ్రామికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దృక్కోణాన్ని సాక్షాత్కరించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన మంత్రి లోకేశ్ ఒక్కక్షణం కూడా వృథా చేయలేదు. ఒకవైపు సమావేశాల్లో పాల్గొంటూనే ఖాళీ దొరికినపుడల్లా సీఎన్ బీసీ-టీవీ18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కు హాజరై ఏపీలో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరిస్తూ పారిశ్రామికవేత్తలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో తెస్తున్న సంస్కరణలు, ఫ్యార్మాస్యూటికల్, హెల్త్ కేర్, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను అంతర్జాతీయ వేదికపై నుంచి వివరించారు. డబ్ల్యూఈఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంతరంగాన్ని ఆవిష్కరించారు.

ప్రతికూల వాతావరణంలోనూ అడుగు ముందుకే

మైనస్ డిగ్రీల ప్రతికూల వాతావరణంలోనూ ఒకవైపు మంచువర్షం పడుతున్నా లెక్కచేయకుండా పట్టువదలని విక్రమార్కుడిలా దావోస్ రోడ్లపై నడుచుకుంటూ సమావేశాలకు హాజరై ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో శెభాష్ అనిపించుకున్నారు. గురువారం తమ పుట్టిన రోజును కూడా పట్టించుకోకుండా రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఉదయం నుంచే పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చదివిన చదువు, ప్రపంచ బ్యాంకులో పనిచేసిన అనుభవంతో డబ్ల్యూఈఎఫ్ వేదికగా వివిధ రంగాలపై నిర్వహించిన సమావేశాల్లో అలవోకగా తన మనోగతాన్ని వెల్లడించారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన సందర్భంలోనూ మంగళగిరి చేనేతలపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. బిల్ గేట్స్, లక్ష్మీమిట్టల్ తో సీఎం చంద్రబాబుతో కలసి సమావేశమైన సందర్భంలో మంగళగిరి శాలువాలతోనే వారిని ముఖ్యమంత్రుల చేతులమీదుగా సత్కరించారు. తాము కలిసిన పారిశ్రామికవేత్తలందరినీ మంగళగిరి చేనేత శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటారు. తాను ఎక్కడున్నా తమ మనసు మంగళగిరిలోనే ఉంటుందని చెప్పే మంత్రి లోకేశ్ మాటల్లోనే కాకుండా చేనేతలపై తన మమకారాన్ని చేతల్లో చూపించారు. ఇక దావోస్ వెళ్లే ముందు మంగళగిరి చేనేత శాలువాలను ప్రత్యేకంగా ఆర్డర్ చేసి సిద్ధం చేసుకొని వెళ్లారాయన. ఎటువంటి ఆడంబరాలకు తావీయకుండా డబ్ల్యూఈఎఫ్ వేదికగా ఏపీ బ్రాండ్ కోసం లోకేశ్ చేసిన కృషి కార్యరూపం దాల్చి త్వరలోనే రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

## ఉద్యోగులకు డీఏ - రైతు భరోసా
## అమలు ముహూర్తం ఫిక్స్..!!

మొదటి పేజి తరువాయి

చర్చ చేసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కేంద్రం 8వ పీఆర్సీ కమిషన్ పై నిర్ణయం తీసుకోవటం తో ఏపీ ప్రభుత్వం పైన ఒత్తిడి పెరుగుతోంది. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన తో పాటుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల పైన చర్చించనున్నారు. ఏపీ కేబినెట్ భేటీ ఏపీ మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 6న సచివాలయంలో జరిగే భేటీలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు రానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనతో పాటుగా ఏపీలో పెట్టుబడుల పైన జరిగిన చర్చల గురించి వివరించే అవకాశం ఉంది. అదే విధం గా పారిశ్రామిక ప్రోత్సాహకాలు, అమరావతి నిర్మాణం, పోలవరం డయా ఫ్రమ్‌వాల్ నిర్మాణం పైనా చర్చించనున్నారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రవేశ పెట్టే బడ్జెట్ పైన చర్చించి.. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ పైనా నిర్ణయం తీసుకోన్నారు. ఉద్యోగులకు డీఏ ఇక, ఏపీలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం పన చర్చించి కేబినెట్ ఆమోద ముద్ర వేయనుంది. ఈ సారి సమావేశంలో ఉద్యోగుల అంశాల పైన కేబినెట్ ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఉద్యోగుల కు దాదాపు రూ 26 వేల కోట్ల మేర వివిధ చెల్లింపులు బకాయి ఉన్నాయి. అందులో కొంత మేర చెల్లించేందుకు ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. పెండింగ్ డీఏల పైన ఈ సమావేశంలో చర్చించటంతో పాటుగా ఒక విడత చెల్లింపుకు ఆమోదించే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా పీఆర్సీ ఏర్పాటు పైన చర్చ ఉంటుందని భావిస్తున్నారు. అన్నదాత సుఖీభవ నిధులు అదే విధంగా కూటమి అధికారంలోకి వస్తే రైతు భరోసా నిధులు రూ 20 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు ముహూర్తం ఖరారు చేయనున్నారు. తాజాగా ఈ పథకం కింద ఎంత మంది రైతులకు నిధులు జమ చేయాల్సి ఉంటుందనే లెక్కలు తేల్చింది. కాగా, కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ తో కలిపి ఈ పథకం నిధులు జమ చేయాలని భావిస్తోంది. వచ్చే నెలలో అమలు చేసేందుకు సన్నాహాలు ఖాతాల్లో నిధుల జమ తాము అధికారంలోకి వస్తే ప్రతీ రైతుకు ఏటా రూ 20 వేలు చొప్పున ఆర్దిక సాయం చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. గతంలో రతు భరోసా పేరుతో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకానికి 'అన్నదాతా సుఖీభవ' గా పేరు మార్చారు. ఫిబ్రవరిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసేలా ముహూర్తం ఫిక్స్ చేసే ఛాన్స్ కనిపిస్తోంది. అమ్మఒడి వచ్చే ఆర్దిక సంవత్సరంలో అమలు చేయనున్నారు. దీంతో, ఈ కేబినెట్ భేటీలో తీసుకునే నిర్ణయాల పైన ఆసక్తి నెలకొంది.

## సెక్యూరిటీ లేకుండా
## అమరావతిలో నారా భువనేశ్వరి పర్యటన..

మొదటి పేజి తరువాయి

సర్వేయర్లతో కలిసి స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నిన్నసాయంత్రం 5.30 గంటల సమయంలో ఈ6 రోడ్డుకు సమీపంలో ఉన్న ఆ స్థలానికి చేరుకున్న ఆమె దాదాపు 20 నిమిషాల పాటు పరిశీలన చేశారు. సర్వేయర్లు ఆ స్థలానికి సంబంధించిన ప్లాట్ మ్యాప్, సరిహద్దులను వివరించగా, భువనేశ్వరి ఆ స్థలాన్ని ఆసక్తిగా గమనించారు. ప్లాట్ చుట్టూ ఉన్న జెండాలను చూపుతూ, భవిష్యత్తులో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు.

స్థానిక రైతులతో ముచ్చట

ఈ సందర్శన సమయంలో అటుగా వెళ్తున్న వెలగపూడి రైతులు భువనేశ్వరితో ముచ్చటించారు. తమ గ్రామంలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ నిర్మాణం జరిగి పాలన ఇక్కడి నుంచే ప్రారంభమైనప్పుడు ఎంతో గర్వంగా అనిపించిందని, ఇప్పుడు చంద్రబాబు తన నివాసానికి తమ పరిధిలో స్థలం కొనుగోలు చేయడం మరింత ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు. అలాగే, ఈ ప్రాంతంలో త్వరలోనే నిర్మాణాలు ప్రారంభం అవుతాయని తెలుసుకోవడం తమకు భవిష్యత్తులో మరింత అభివృద్ధి తేవొచ్చనే నమ్మకాన్ని కలిగించిందన్నారు.

అందరి సహకారం అవసరమన్న సీఎం సతీమణి

ఈ సందర్భంగా భువనేశ్వరి, రైతుల మాటలు శ్రద్ధగా వినుతూ, వారి అభిప్రాయాలను పంచుకున్నారు. నాటి పాత రోజులను గుర్తు చేసుకుంటూ రాజధాని అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్శన రైతులకు, స్థానికులకు కొత్త ఉత్సాహాన్ని కలిగించి, అమరావతి రాజధాని అభివృద్ధిలో మరింత విశ్వాసాన్ని పెంచింది.

## ఆ పెట్టుబడుల ద్వారా 75 వేల వరకు ఉద్యోగాలు
## : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




హైదరాబాద్ : దావోస్ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 50 వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ గత పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పెద్దగా తెచ్చిన పెట్టుబడులు లేవన్నారు. అభివృద్ధి, పెట్టుబడులపై బీఆర్ఎస్ ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లడం వల్ల పెట్టుబడులపై నమ్మకం కుదిరిందన్నారు. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమని విమర్శించే ప్రతిపక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రజలను మభ్యపెట్టడం, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడమే బీఆర్ఎస్ పని అని విమర్శించారు. గత ప్రభుత్వ పాలన కారణంగా నెలకు ఆరున్నర వేల కోట్ల రూపాయల వడ్డీని కడుతున్నట్లు చెప్పారు. మంచి జరుగుతుంటే ప్రశంసించడం నేర్చుకోవాలని ప్రతిపక్షానికి హితవు పలికారు.ం

## మీర్‌పేటలో భార్య హత్య...
## వెబ్ సిరీస్‌లో చూసి ముక్కలుగా నరికాడు!

మొదటి పేజి తరువాయి




ఓ వెబ్ సిరీస్ ప్రేరణతో తన భార్యను కిరాతకంగా హత్య చేసినట్లుగా తెలుస్తోంది. భార్యను హత్య చేసి, ముక్కలుగా నరికి, శరీర భాగాలను బకెట్ నీళ్లలో వేసి హీటర్‌తో ఉడికించి మాంసాన్ని ముద్దగా చేసి చెరువులో వేశాడు. నిందితుడి ఫోన్‌ను పరిశీలించగా మరో మహిళతో ఉన్న ఫొటోలు లభ్యమయ్యాయి. ఈ దారుణ హత్య తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. గురుమూర్తి ఏపీలోని ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామానికి చెందినవాడు. 13 ఏళ్ల క్రితం అతనికి వెంకటమాధవితో వివాహమైంది. గురుమూర్తి ఆర్మీలో జవాన్‌గా పని చేసి నాయక్ సుబేదార్‌గా పదవీ విరమణ పొందాడు. ప్రస్తుతం కంచన్‌భాగ్ డీఆర్డీవోలో కాంట్రాక్ట్ భద్రతా సిబ్బందిగా పని చేస్తున్నాడు. కొన్నాళ్లుగా అతను మరో మహిళతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. విషయం భార్యకు తెలియడంతో ఇంట్లో గొడవలు జరిగాయి. దీంతో గురుమూర్తి భార్యను అడ్డు తొలగించుకోవాలనుకున్నాడు. సంక్రాంతి సందర్భంగా తన ఇద్దరు పిల్లలను హైదరాబాద్‌లోనే ఉండే తన సోదరి ఇంటికి పంపించాడు. ఈ నెల 15న భార్యాభర్తలకు మరోసారి గొడవ జరిగింది. భార్య తలను గోడకేసి కొట్టాడు. ఆమె చనిపోయిందని నిర్ధారించుకున్నాక ఆరు నెలల క్రితం ఓటీటీలో చూసిన ఓ వెబ్ సిరీస్‌లో ఉన్నట్లుగా మృతదేహాన్ని బాత్రూంలోకి తీసుకువెళ్లి ముక్కలుగా నరికాడు. వెంకటమాధవి హత్య బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడలో తీవ్ర అలజడి రేపింది. న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలోని ఓ అపార్టుమెంట్‌లో గురుమూర్తి దంపతులు ఉంటున్నారు. గురుమూర్తి తన భార్యను హత్య చేసినట్లు తెలియగానే, అపార్ట్ మెంట్ లో ఉండే వారంతా ఖాళీ చేసి వెళ్లిపోయారు.

## గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

మొదటి పేజి తరువాయి



గ్రామీణాభివృద్ధికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని సీతక్క అన్నారు. ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరు చేసిన పనులు చేయిస్తున్నామని వెల్లడించారు. మొదటి విడతలో రూ. 2682 కోట్లు కే టాయించినట్లు తెలిపారు. తాజాగా మరో రూ. 2773 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఇవే కాకుండా ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ.197 కోట్లు మంజూరు చేసిన ట్లు స్పష్టం చేశారు. గతంలో పీఎంజీఎస్ కోసం రూ. 110 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. పల్లెల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రాబోయే కాలంలో మరిన్ని నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే క్షేత్ర స్థాయి పంచాయతీ రాజ్ రూరల్ ఇంజనీరింగ్ అధికారులకు వాహన సదుపాయం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. పనుల పర్యవేక్షణ కోసం ఈఈలు, డిప్యూటీ ఈఈలు, ఎస్ఈ లకు వెహికిల్స్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 237 మంది ఇంజనీరింగ్ అధికారులకు రూ. 5 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఒక్కో వాహన అద్దె చెల్లింపు కోసం నెలకు రూ.33 వేలు విడుదల చేసినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో అధికారులకు వెహికిల్స్ అలవెన్స్ లేదని, మారు మూల ప్రాంతాల్లో జరిగే పనుల పర్యవేక్షణకు వెల్లేందుకు ఇంజనీర్లు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. వాల్ల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం, వాహన సదుపాయం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా వాహన సదుపాయం కల్పించిన ప్రభుత్వానికి రుణ పడి ఉంటామని పంచాయతీ రాజ్ విభాగ ఈఎన్‌సీ కనకరత్నం ప్రకటించారు. గతంలో వాహన అలవెన్స్ లేకపోవడంతో ఇంజనీర్లు అవస్థలు పడ్డారని కనకరత్నం తెలిపారు. వాహన కష్టాలు తీర్చిన ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు కనకరత్నం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

85 శాతం గ్రామ సభలు పూర్తి :

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 13,861 గ్రామాలు, వార్డుల్లో గ్రామ సభలు (85.96 శాతం) పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గ్రామ సభలు ప్రారంభమైన మూడోరోజైన గురువారం 3,986 గ్రామ సభలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ గ్రామ, వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నేడు గ్రామ సభలు 3130, వార్డు సభలు 856 నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారున్నా. గురువారం 3,197 గ్రామపంచాయతీల్లో గ్రామసభలు జరగగా ఇప్పటివరకు 10,495 గ్రామపంచాయతీల్లో గ్రామసభలు ముగిశాయి. పదేళ్ల తర్వాత గ్రామసభలు నిర్వహిస్తుండటంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. పలకరింపులు, ఆప్యాయతల కలబోతగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేయాలన్న తలంపుతో ప్రభుత్వం ఉంది. అందరూ దరఖాస్తులు చేసుకునే వెసులుబాటు ఉండటంతో గ్రామస్తుల్లో ఆత్రుత తగ్గింది. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా గ్రామసభలు కొనసాగుతున్నాయి. దాపరికాలు లేకుండా పూర్తి పారదర్శకంగా గ్రామసభల వేదికగానే అర్హులను గుర్తిస్తుండటంతో పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయి. శుక్రవారం 2,279 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు జరిగాయి.

## పంచాయితీ బోర్డు సత్తార్ కుమారుడు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర, దారపనేని, బైరెడ్డి, పువ్వాడి



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం లోని విశ్రాంత పంచాయతీ కార్యదర్శి కీర్తిశేషులు షేక్ సత్తార్ కుమారుడు పెదహాజి మలన్ ,పర్వీన్ దంపతుల కుమార్తె నీహా, తెనాలి వాస్తవ్యులు సయ్యద్ జిలాని సాహెబ్, హలీమా దంపతుల కుమారుడు అబ్దుల్ ఖాదిర్ ల వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్ లో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, బోయల్ల నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో పామూరు మండల నాయకులు యారవ శ్రీనివాసులు, షేక్ గౌస్ బాషా, షేక్ షంషూర్, చిన్న హాజీ మలన్, వెటర్నరీ డాక్టర్ మునీర్, అబ్దుల్, హెచ్ఎం రఫీ, తదితర బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## దాతల సహకారంతో ఆధునిక హంగులతో శరవేగంగా కొనసాగుతున్న - ప్రభుత్వ జూనియర్ కాలేజీ పునఃనిర్మాణ పనులు



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు డి (శుభోదయం న్యూస్) :- దాతల సహకారంతో ఆధునిక హంగులతో శరవేగంగా టంగుటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పునఃనిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్థానిక జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ తొట్టెంపూడి చక్రపాణి శుక్రవారం 'శుభోదయం' కి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002-24 సంవత్సరాలకుగాను కళాశాల అభివృద్ధికి సంబంధించి 44 లక్షల రూపాయలు ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అందులో 24 లక్షలు నిధులు మాత్రమే ని ధులు విడుదల కావడం జరిగిందన్నారు. మిగతా బడ్జెట్ విడుదల కాకపోవటం కారణంగా పనులు ఆగిపోయాయన్నారు. వాటిని పూర్తి చేయడానికి దాతల సహకారంతో పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ఈ



సందర్భంగా దాతల వివరాలు తెలియజేస్తూ స్థానిక ప్రముఖ పారిశ్రామికవేత్త పోతుల రామారావు దాదాపు 4 లక్షల విలువైన పనులు చేపట్టడం జరిగిందని అదేవిధంగా మండల పరిధిలోని జమ్ములపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై బెజవాడ శ్రీనివాసరావు లక్ష రూపాయలు, స్థానిక సరోజ్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిడిపోతు వెంకటేశ్వర్లు 60,000/-, కళాశాల పూర్వ విద్యార్థిని శ్రీమతి సిహెచ్ శారద 60,000/-, మండల పరిధిలోని కాకుటూరివారిపాలెంకి చెందిన ఎన్నారై మనం ప్రసాద్ 25,000/-, జమ్ములపాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మక్కిన వెంకట్రావులు 25,000/-, స్థానిక జూనియర్ కళాశాల సిబ్బంది 25,000/- ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా కళాశాలకు పెయింట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. కళాశాల అభివృద్ధికి తమవంతుగా సహాయ సహకారాలందిస్తున్న దాతలకు చక్రపాణి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## పేదల పాలిట పెన్నిధి పరిటాల రవిద్ర జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర.



యర్ర గొండ పాలెం నియోజకవర్గ ఇన్చార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలేటి పెన్నిధి దివంగత నేత పరిటాల రవీంద్ర అని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్ర అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం పట్నంలో పరిటాల రవి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా




నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ జిలాని,వడ్లమూడి లింగయ్య,ఊట్ల సీతారామయ్య, వెన్న వెంకటరెడ్డి, గుత్త మూర్తయ్య,రమణారెడ్డి, గౌరీ శంకర్ శీను, కొల్లిపాటి వెంకటేశ్వర్లు, మాగులూరి వెంకటనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య ఆఫీసులో మహిళలు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం




దోర్నాల, మండల రిపోర్టర్ – ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం మహిళా సమైక్య ఆఫీసులో మహిళలు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో ఏం నాసర్ రెడ్డి' స్థానిక మండల మహిళా సమైక్య ఆఫీసులో ఈరోజు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి దోర్నాల మండలం ఏపిఎం దర్శనం పోలయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం ఏరియా కోఆర్డినేటర్ డి దానం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యత వైపు మళ్ళీ తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.అలాగే ఎంపీడీవో ఎం నాసర్ రెడ్డి మాట్లాడుతూచదువు అనేది ప్రతి ఒక్కరికి మూడో నేత్రమని అన్నారు. అలాగే వయోజన విద్య సూపర్వైజర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలకు ఉల్లాస్ ప్రోగ్రాం గురించి వివరించారు. అనంతరం ఎడవల్లి పంచాయతీ మరియు రామచంద్ర కోట పంచాయతీలకు సంబంధించి విద్య స్వచ్ఛంద కార్యకర్తలకు పుస్తకాలు పెన్సిల్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం వాలంటీర్లు అకౌంటెంట్ మండల సమైక్య ఓబి మెంబర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లవరపాడులో జరిగిన పశు ఆరోగ్య శిబిరం!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరు మండలం మల్లవరపాడు గ్రామంలో శుక్రవారం పశు ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పశు సంరక్షణ శాఖ సంయుక్త సంచాలకు డాక్టర్ బేబీ రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.




ఈ శిబిరంలో పశువులకు చూడి పరీక్షలు, తిరగకట్టే సమస్యలున్న పశువులను పరీక్షించి మందులు అందజేయడం జరిగింది. అదేవిధంగా గొర్రెలు, మేకలు, దూడల్లో నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. అదేవిధంగా అనారోగ్యంగా ఉన్న పశువులకు రక్త, పేడ పరీక్షలు నిర్వహించడం జరిగింది. పశు పోషకులకు మినరల్ మిక్సర్, లివర్ టానికులు, వాతం పొడులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల అసిస్టెంట్ డైరెక్టర్ సుధీర్ బాబు, ఒంగోలు ఏడి డాక్టర్ నాగార్జున బాబు, ఎం నిడమనూరు పశు వైద్య నిపుణులు డాక్టర్ శ్రీమతి ధనలక్ష్మి, కొణిజేడు పశు వైద్య నిపుణులు డాక్టర్ సోమశేఖర్,



వారి పశు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది. జిల్లా ప్రత్యేక అధికారి సీఈఓ ఏపీఎల్ డి ఏ డాక్టర్ శ్రీనివాసరావు వీడియో కాల్ ద్వారా ఈ పశువైద్య శిబిరాన్ని పర్యవేక్షించడం జరిగింది. ఇదిలా ఉండగా ఈ శిబిరంలో మొత్తం 82 పశువులకు వైద్యం చేయించడం జరిగిందని 45 దూడలు, 60 పెద్ద గేదెలు, 1480 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగిందని, 15 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స మందులు అందించడం జరిగిందని ఒక ప్రశ్నకు సమాధానంగా పశు వైద్య నిపుణులు డాక్టర్ వై ధనలక్ష్మి తెలియజేయడం జరిగింది.

## నేడే ఆక్స్ ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### బెంగళూరు వైదేహి హాస్పిటల్ వైద్య సిబ్బందితో పరీక్షలు

తనకల్లు (శుభోదయం న్యూస్): ములకలచెరువులోని నాయుని చెరువుపల్లి రోడ్డులో గల ఆక్స్ ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన వైదేహి హాస్పిటల్ వారు శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని పాఠశాల కరస్పాండెంట్ శ్రీవాణి సనత్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా కంటి, గుండె, క్యాన్సర్, కిడ్నీ, ఎముకలు, బిపి, ఫీవర్, ఊపిరితిత్తులు మరియు కాలేయం లాంటి ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా చెకప్ చేయబడును. ఈ వైద్య శిబిరం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2.30 వరకు మాత్రమే ఉంటుంది కావున ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు ఉపయోగించుకోవాలని, మరియు అవసరమైన వారికి ఈ సందేశాన్ని చేరవలసిందిగా తెలియజేస్తున్నాం. గతంలో మీరు చేయించుకున్న స్కానింగ్ రిపోర్ట్స్ ఉంటే తీసుకురావలెను. ఈ అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గురుకుల పాఠశాలలో సామాజిక తనిఖీ



కావలి : (శుభోదయం న్యూస్) : బోగోలుమండలం, బోగోలుమేజరుపంచాయతీ పరిధిలోనిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులపాఠశాలలో (బాలికల)శుక్రవారంసమగ్ర శిక్షమరియు ప్రధానమంత్రిపోషణఅభయాన్ కు సంబంధించిసామాజికతనిఖీ నిర్వహించడంజరిగింది.తనిఖీలో భాగంగాపాఠశాలలోనిమౌలిక సదుపాయాలు, తరగతిగదులు,మరుగుదొడ్ల పరిశుభ్రత,నీటిసరఫరా,రికార్డుల పరిశీలన,మధ్యాహ్నభోజనం నాణ్యత,మొదలైనఅంశాలకు సంబంధించిసామాజికతనిఖీ నిర్వహించారు.అనంతరంపాఠశాలలోనిపిల్లలు, పిల్లల తల్లిదండ్రులు,పాఠశాలకమిటీ సభ్యులతోమాట్లాడివారి అభిప్రాయాలుసేకరించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో,సామాజిక తనిఖీబహిరంగగ్రామసభ నిర్వహించడంజరిగింది. పై కార్యక్రమంలోసామాజికతనిఖీ రిసోర్స్ పర్సన్స్ ఎ.లక్ష్మన్న జి. సంజయ్ కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.పద్మావతి సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి యుద్ధంలో పోరాడిన అమరవీరులకు నివాళులు అర్పించిన.....

### ఎమ్మెల్యే బేబీనాయన మరియు బూడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు..



బొబ్బిలి (శుభోదయం న్యూస్) : తెలుగు ప్రజల చరిత్రలోనే ఎంతో ప్రాముఖ్యత పొందిన బొబ్బిలి యుద్ధం జరిగి నేటికి 268 సంవత్సరాలు.. బొబ్బిలి గడ్డ కోసం పోరాడి, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రువులను ఎదిరించిన అమరవీరులకు, శత్రు సైన్యానికి ప్రాణాలతో లొంగకుండా రాణీ మల్లమ్మదేవి గారుతో



సహా ఆత్మార్పణ చేసుకున్న వీరమహిళలకు ఈరోజు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన) బూడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు మరియు బొబ్బిలి రాజవంశీయుల అభిమానులు కలిసి బొబ్బిలి యుద్ధస్థంభం మరియు తాండ్ర పాపారాయుడు గారి విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో ఉన్న సహచర నాయకులు, బొబ్బిలి రాజుల అభిమానులు, కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు..!!

## అధిక ఫీజులు వసూళ్లతో ఇబ్బందులకు గురిజిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి.ఏపీఎస్ జేఏసీ...



విజయనగరం,జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్...(శుభోదయం న్యూస్):స్థానిక పువ్వులు బాగ్ జంక్షన్ వద్ద నిన్న జరిగిన అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య పై సమస్యపై ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కన్నా అధిక మొత్తంలో పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రుల జోబిల నుండి లూటీ చేస్తున్నారు అలాగే సకాలంలో కట్టకపోతే విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులపై ఒత్తిడిలో తీసుకొస్తున్నారు అలాగే విద్యార్థులకు జేఈఈ మెయిన్స్ ఐఐటి పేర్ల చెప్పి ఈ ర్యాంకుల పోటీ ప్రపంచంలో విద్యార్థులపై ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అధిక మొత్తంలో ర్యాంకుల సంపాదించడం కొరకు విద్యార్థుల్ని మానసికంగా హింసిస్తున్నారు. ఈ ఉత్తర్వులు తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్య ప్రయత్నాలు చేస్తున్నారు ఈరోజు అనంతపురం కళాశాల వీడియో బయటకు రావడం వల్ల అందరూ దీని మీద చర్చిస్తున్నారు కానీ ప్రతిరోజు ఎలాంటి సంఘటనలు ఎక్కడో ఒక దగ్గర చోటు చేసుకుంటున్నాయి కనుక సంబంధిత అధికారులు విద్యాశాఖ మినిస్టర్ గౌరవ నారా లోకేష్ గారు దీని మీద చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఎస్ చంద్రశేఖర్ మహేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## మంచి మనసున్న మహారాజు... ఎమ్మెల్యే బేబీ నాయన.



విజయనగరం, జిల్లా ప్రతినిధి బొద్దాన.శ్రీనివాస్.... శుభోదయం న్యూస్):బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలో తెలుగుదేశం సభ్యత్వం తీసుకొని అకాల మరణంతో చనిపోయిన కుటుంబాలకు బాసటగా తన వంతు సహాయముగా మన గౌరవ శాసనసభ్యులు శ్రీ బేబీ నాయన గారు ప్రతి కుటుంబానికి తన వంతు సహాయముగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగినది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి తెలుగుదేశం కార్యకర్తలకు మరియు తెలుగుదేశం కూటమి కార్యకర్తలకు ధన్యవాదములు...

## నాగులవరంపంచాయతీ కార్యదర్శిపై విచారణ



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : బోగోలుమండలంనాగులవరం గ్రామపంచాయతీకార్యదర్శి భాస్కరరావుపైవచ్చిన ఆరోపణలపైశుక్రవారంమండల పరిషత్ అభివృద్ధిఅధికారి సుబ్రహ్మణ్యం,మండల విస్తరణాధికారినయూమ్ తోకలసి విచారణచేపట్టారు. భాస్కర్ రావు పంచాయతీకార్యదర్శిగావచ్చిన తర్వాత,కార్యాలయానికివచ్చే ప్రజలవద్దనుండిప్రతిపనికిలంచం అడుగుతున్నాడని, ఇంటిపన్ను కట్టించుకునేందుకుకూడా వందలలోరసీదుఇచ్చి వేల రూపాయలుతీసుకుంటున్నాడని, కార్యాలయానికిమద్యంసేవించి రావడంతోపాటు ఇదేమిటని అడిగినవారిని,నేనింతే! మీకుచేతనయిందిచేసుకోండిదమ్ముంటే!! అనివ్యంగ్యంగా సమాధానంచెబుతుండడంతో గురువారంగ్రామంలోనిపలువురు తెలుగుదేశంనాయకులు, లబ్ధిదారులుకార్యదర్శితో వాగ్వివాదానికిదిగారు. విషయం పలుయూట్యూబ్ ఛానళ్లలో హల్ చల్ చేయడంతో విచారణ చేపట్టినట్లుఎంపీడీవోతెలిపాడు విచారణనివేదికనుతదుపరిచర్యలనిమిత్తంఉన్నతాధికారులకు సమర్పిస్తామనిఆయనతెలిపాడు.

# రోడ్డు భద్రత వారోత్సవాలపై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలి

సిఐ వెంకట్రావు, ఎస్సై ఎం రఘునాథ్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):జనవరి 14వ తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, వరికుంటపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఎం రఘునాథ్ పేర్కొన్నారు.ఈ మేరకు మండలంలోని పెదిరెడ్డిపల్లి యూనియన్ బ్యాంక్ సెంటర్ - తోటల చెరుపల్లి లో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు



ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు.ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు, ఏఎస్ఏలు, హెడ్ కానిస్టేబులు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి యారవ శ్రీనివాసులు,పువ్వాడి వెంకటేశ్వర్లు, గోళ్ళపద్మజ, షేక్ నాయబ్ రసూల్




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ కటకం సజన అధ్యక్షతన స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు ,టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగు అని విద్యార్థినులు సరోజినీ నాయుడు సావిత్రిబాయి పూలే లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు .సమాజంలో బాలికల సంరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య ,సామాజికంగా ఎదుగుదల అంశాలపై అవగాహన కల్పించడానికి జాతీయ బాలిక దినోత్సవం నిర్వహిస్తున్నారు .కేంద్ర ప్రభుత్వం బేటి బచావో- భేటీ హటావో అనే పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు .జనాభా పెరుగుదలలో పురుషులకంటే మహిళలు తక్కువగా ఉన్నట్లు తేలిందన్నారు . ఇది భావితరాలకు ప్రమాదం అన్నారు .బాలికల అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక పథకాలను ప్రవేశపెట్టారని ఆ పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు .బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బాలికల అక్రమ రవాణాను ప్రతి ఒక్కరు అరికట్టాలని అన్నారు .ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు .ఏదైనా బాల్య వివాహం జరిగినట్లయితే లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించబడుతుందన్నారు. అనంతరం విద్యార్థినులతో ఆడపిల్లను చదివిద్దాం- ఆడపిల్లను రక్షిద్దాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నెం రమణయ్య, అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ, అంగన్వాడి కార్యకర్తలు, షేక్ రమీజా,టీ. అమల, డి భాగ్యం, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని, నిన్న శుక్రవారం ఊళ్ళపాలెం జడ్పీహెచ్ స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బాలికలకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, బాల్య వివాహాల ముప్పు, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం వంటి కీలక విషయాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డాక్టర్లు ధీరేంద్ర, చైతన్య కృష్ణ, వంశీధర్, ఆఫీసర్ చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.కె రిజ్వాన, స్కూల్ హెచ్ఎం బి.ఎస్.కే ప్రసాద్ రావు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా బాలికల భవిష్యత్తు కోసం అవగాహన పెంచేందుకు అధికారులు, వైద్య నిపుణులు, స్కూల్ టీచర్లు కలిసి ప్రయోజనకరమైన మార్గదర్శకాలు అందజేశారు.

# పంచముఖ ఆంజనేయస్వామి గుడిలో మండలపూజ కార్యక్రమం



యాడికి, జనవరి 24 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్ ): మండలంలోని వెంగమనాయుడు కాలని యందు వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి 41 వ రోజు మండలపూజ కార్యక్రమం ఘనంగ నిర్వహించడం జరిగింది. పూజ కార్యక్రమంలో బాగంగా స్వామి వారిని వివిధ రకాల పూలతో ఆలంకరించడం జరిగింది. స్వామి వారి ముందు హెూమం ఏర్పాటు చేసి వేదమంత్రలతో స్వామి వారికి పూజ కార్యక్రమం నిర్వహించిన 'అనంతరం వచ్చిన వందలాదిమంది భక్తులకు అన్న దానం నిర్వహించడం జరిగింది. ఈ 41 రోజులు క్రమం తప్పకుండ ప్రతి రోజు భజన కార్యక్రమం నిర్వహించిన



భజన గురువులు నాగలింగేశ్వర ఆచారి, జయసింహ, శ్రీనివాసులురెడ్డి,రామంజీ. బాస్కర్ రెడ్డి లకు ఆలయ కమిటి వారు శాలువలతో 'పూలదండలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చింత గంగారాజు . ఉపాదక్షులు పురుషోత్తం ఆచారి, ప్రధానకార్యదర్శి. కంబగిరి, కమిటి సభ్యులు మార్ల రాము, రామంజుల రెడ్డి, రామయ్య ఆచారి, దాసరి నరేంద్ర, ఉక్కిసుల లక్ష్మి నారయణ, చైతన్య క్రిష్ణ, సి శివక్రిష్ణ, బోయ రమణ, శిరివెల్ల యగంటి, ఓబులేసు, వేణు మాధవ,దాసరి క్రిష్ణ, వెల్పుల మల్లికార్జున, యల్లపు రామకృష్ణ, శంకర నిరంజన్, మధు ఆచారి, పెనుకొండ నాగభూషణం, వెంగమనాయుడు కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నరు.

# చలో విజయవాడ



కనిగిరి, రిపోర్టర్ జి ప్రసాదరావు (శుభోదయం. న్యూస్): విజయవాడలో జరిగే ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యవర్గ సమావేశానికి కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు బయలుదేరి వెళ్లారు.కనిగిరి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు విజయవాడలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఎంఆర్పిఎస్ కార్యవర్గ సమావేశానికి కనిగిరి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జ్ జై పి రాజు మాదిగ ఎం జె ఎఫ్ కనిగిరి తాతపూడి శ్యామ్ వెలిగండ్ల మండల పోయి ఇంచార్జ్ పల్లె పోగు యోహాన్ మాదిగ మన్నేపల్లి మనోహర్ మాదిగ మొదలైన వారు విజయవాడకు బయలుదేరి మన జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు అన్న గారితో కనిగిరి స్థితిగతులు గురించి వివరించడం జరిగింది.

# చీమకుర్తి వెంకటేశ్వర్లు ద్వితీయ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండ మండలంలో తెలుగుదేశం పార్టీకి అత్యంత సేవలందించిన మాజీ మండల అధ్యక్షుడు చీమకుర్తి వెంకటేశ్వర్లు ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని సింగరాయకొండ, మూలగుంటపాడు గ్రామాల్లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలిసి మంత్రి స్వామి, చీమకుర్తి వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం, రక్తదాన శిబిరాన్ని మంత్రి స్వామి ప్రారంభించగా, యువత స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సింగరాయకొండ మండల టిడిపిలో ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి, 20 ఏళ్ల పాటు ప్రజాసేవకు అంకితమై పనిచేసిన చీమకుర్తి వెంకటేశ్వర్లు చిరస్మరణీయ వ్యక్తి అని కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఆయన రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని మంత్రి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్



కనిగిరి రిపోర్టర్ జి ప్రసాదరావు (శుభోదయం న్యూస్) : కనిగిరి: విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న నారాయణ విద్యాసంస్థల ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం అనంతపురంలో ఇంటర్మీడియట్ చదువుతున్న చరణ్ అనే విద్యార్థి మరణించడం విద్యార్థుల్లోకాన్ని కలచివేస్తుందని పవన్ కళ్యాణ్ బాధను వ్యక్తపరిచారు. ఈ రాష్ట్రంలో నారాయణ విద్యాసంస్థలు ఫీజులను విచ్చలవిడిగా దోచుకుంటుంది. ఫీజులను దోచుకుంటూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. నారాయణ విద్యాసంస్థలకు మరింత చేదోడు వాదోడుగా నిలుస్తుంది అని మండిపడ్డారు. విద్యార్థులపై మానసిక ఆర్థిక ఒత్తిడిని నారాయణ విద్యాసంస్థలు రోజురోజుకీ విపరీతంగా పెంచుతా ఉన్నాయి. తల్లిదండ్రులు కూడా ఇప్పటికైనా తెలుసుకొని కార్పొరేట్ మాయలో పడకుండా వారు పెట్టే ఒత్తిడికి లోను కాకుండా పిల్లలకు స్వేచ్ఛపూరిత వాతావరణంలో విద్యను అభ్యసించగలిగే విద్యాసంస్థల్లోనే చేర్పించాలని ఆయన అన్నారు. ఈ చర్యకి పూర్తి బాధ్యతలు వహిస్తూ నారాయణ విద్యాసంస్థల చైర్మన్ నారాయణ మినిస్టర్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యాసంస్థలను నిర్వహిస్తున్న నిర్వాహకులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి గూడూరు సురేష్ మండల కన్వీనర్ సయ్యద్ ఇఫ్రాజ్ తాహిద్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# బెల్లిలలిత విగ్రహాన్ని ట్యాంకు బండుపై ప్రతిష్టించాలి ఉద్యమకారుల జేపీసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి హత్య చేయబడిన తెలంగాణ కోకిల బెల్లిలలిత స్థూపాన్ని హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్రఅధ్యక్షులు సుల్తాన్ యాదగిరి డిమాండ్ చేశారు, ఆయన శుక్రవారం బెల్లి లలిత కుటుంబాన్ని బెల్లికృష్ణను,కలసి వారి కుటుంబ సమస్యలను ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం భువనగిరి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు బెల్లికృష్ణ కుమారుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారుల న్యాయం చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ చేపట్టే కార్యక్రమంలో పాల్గొంటానని అన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామ్ రెడ్డి కోశాధికారిచంద్రన్న ప్రసాద్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.డోలక్ యాదగిరి గంగిరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలి"కల" సాకారం కావాలి: బొజ్జ సురేష్ సెర్ప్ సిసి....



సంగెం (శుభోదయం న్యూస్): జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బొజ్జ సురేష్ ఆడపిల్లలందరికీ శుభాభినందనలు తెలిపారు.ఆడపిల్ల భారం కాదు ఆడపిల్ల దేవుడిచ్చిన వరం బాలికలను కాపాడుకుందాం..! వారిని సంతోషంగా ఉంచుదాం..!బాలికలను ప్రోత్సహిద్దాం.. బంగారు భవితకు భరోసానిద్దాం..ఆడపిల్లలకు అన్నింటా సమాన అవకాశాలు కల్పిద్దాం.. సమాజంలో లింగ అసమానతలను పూర్తిగా రూపుమాపుదాం.. బాలిక భవిష్యత్తు శక్తి భారత మాతకు మరో రూపం బావి భారతం బాలికల చేతుల్లో బాలికలు లేకుంటే భవిష్యత్తు అంధకారం బాలికల సంరక్షణతో భారతదేశం వెలుగొందాలని ఆశిద్దాంనేటి బాలికలే రేపటి నాయకురాలు బాలికలను కాపాడుదాం దేశ అభివృద్ధికి తోడ్పడుదాంఆడపిల్లను పుట్టనిద్దాంఆడపిల్లలు బ్రతకనిద్దాం ఆడపిల్లను చదవనిద్దాం ఆడపిల్లను ఎదగనిద్దాం వారికి భద్రతనిద్దాం వారికి స్వేచ్ఛ జీవితాన్ని అందిద్దాంఆడపిల్ల పుడితే భారం కాదు ఆడపిల్ల పుట్టడం అదృష్టం కంటికి రూపం.. ఇంటికి దీపం.. మమతకు అపురూపం నిండు గుండెకు ఆడపిల్ల మణీ దీపం.పుట్టింటికి ప్రాణదీపం మెట్టినింటికి మణీ దీపంఆడపిల్ల అనురాగం చూడు దేవుడు ఇచ్చే ఆశీస్సులు పొందు.బాలికల సంక్షేమం కోసం కృషి చేస్తూ, సమాన హక్కులు కల్పించేందుకు, శక్తివంతమైన భవిష్యత్తును నిర్మించేందుకు మనమంతా కట్టుబడుదాం. లింగ వివక్ష లేకుండా, ప్రతి బాలిక తన కలలను సాకారం చేసుకునే సమాజాన్ని ఆవిష్కరిద్దాం.బొజ్జ సురేశ్, సెర్ఫ్ సి.సి.8008200870.

# దివ్యాంగుల ఉపకార పరికరాల ఎంపికలో ఎమ్మెల్యే పోచారం అగ్రో చైర్మన్ కాసుల



బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బాన్సువాడ పట్టణ శివారులోని ఫంక్షన్ హాల్లో మహిళా,శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ అనిల్ కో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి దివ్యాంగులకు ఉపకార పరికరాల పంపిణీ లబ్దిదారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజుఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల,బాన్సువాడ సౌభాగ్య, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ రవి చంద్ర జన్మదిన వేడుకలు



బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో మున్నూరు కాపు మండల యువత ఆధ్వర్యంలో మున్నూరు కాపు బుద్ధు బిడ్డ అయినా రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవి చంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గాంధీ చౌక్ కూడలి వద్ద బిర్కూర్ మున్నూరు కాపు మండల యువత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తిన పించుకుంటూ ఒకరికి ఒకరికి శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొగడమీది సాయి, ఉపాధ్యక్షులు అరిగే ధర్మ తేజ, అవారి ప్రవీణ్ కుమార్, కళ్ళ సాయికుమార్, అమ్ముల భాస్కర్ కార్యదర్శి గంగాధర్ సంజీవ్, ప్రధాన కార్యదర్శి రేంజర్ల అనిల్, కోశాధికారి మేకల గాలు, సోషల్ మీడియా కన్వీనర్ కొట్టే వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



బీర్ప్వార్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బీర్కూర్ మండల పరిషత్తు బాలికల ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖన%శీ%, క్విజ్ పోటీలు



నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఫణిశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్క బాలిక సమాజం లో రాణి రుద్రమదేవి, సావిత్రి బాయి పులే ఇలా మహనీయుల స్ఫూర్తి తో అత్యంత ఎత్తుకి ఎదగాలని సమాజం లో విద్య



ఉంటేనే విలువ ఉంటుందని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు,రజిత,హరిప్రసాద్, భీమ్ రామ్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన బీర్కూర్ గ్రామసభ



బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసిన గ్రామసభ. ఈ సందర్భంగా ఎమ్మార్వో లత మాట్లాడుతూ...అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడానికే ఈ గ్రామసభలు నిర్వహించుకున్నాం...అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.. వాటిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి



గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందిగ్రామ సభ ద్వారా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది...ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాలో పేరు లేకపోయిన నిరాశ పడవద్దని ఇది నిరంతర ప్రక్రియ దరఖాస్తు పెట్టుకుంటే సంబంధిత అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు లబ్ది జరిగేలా చర్యలు చేపడతాం అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో %ూవీజ% చైర్మన్ దుర్గం శ్యామల, వైస్ చైర్మన్ యామ ఎంపిడిఓ, రాములు మాజీ ఎంపీపీ లు రఘు, విజయ్ ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ ఆవారి గంగారం, సానేపు గంగారాం,సందీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## : జాతీయ ఓటర్ల దినోత్సవం - ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రేరణ






హైదరాబాద్, శుభోదయం న్యూస్ : ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం భారతదేశ ప్రజాస్వామ్యానికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపనకు గుర్తుగా ఈ రోజు చేపడతారు. ఈ రోజు ప్రధాన లక్ష్యం ప్రజల్లో ఓటు హక్కు పట్ల అవగాహన పెంచడం, ప్రతి ఒక్కరికి ఈ హక్కు ఎంత విలువైనదో తెలియజేయడం అవసరం.ఓటు హక్కు ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రాథమిక హక్కు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది. మన ఓటు ద్వారా ప్రభుత్వాన్ని ఎంచుకునే శక్తి మన చేతుల్లోనే ఉంటుంది. దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమానత్వం, మౌలిక వనరుల వినియోగం వంటి అన్ని అంశాలు ఓటర్ల నిర్ణయంపై ఆధారపడి ఉంటాయి.ప్రతి ఓటు ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించే గోప్ప శక్తి. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు అత్యంత కీలకం అని తెలుసుకోవాలి. ఇది కేవలం హక్కు కాదు, మనందరి బాధ్యత. డబ్బు, మద్యం, ఉచిత పథకాలు వంటి ప్రలోభాలను తిరస్కరించి సమర్థ నాయకత్వాన్ని ఎంచుకోవడం ప్రజల బాధ్యత. అలాంటి తాత్కాలిక లాభాలు ప్రజల భవిష్యత్తును పాడు చేస్తాయి.ఒక పౌరుడిగా మన హక్కును సరైన ప్రయోజనాల కోసం వినియోగించాలి.సమర్థ నాయకత్వం ఎంచుకోవడం కోసం ప్రతి ఓటరూ ఆయా అభ్యర్థుల విద్య, అనుభవం, సమాజానికి చేసిన సేవలను పరిశీలించాలి. కులం, మతం, ప్రాంతం పేరుతో ఓటు వేయకుండా న్యాయమైన నాయకత్వానికి మద్దతు ఇవ్వాలి. ఉచిత హామీలు, ప్రలోభాలు చెప్పే పార్టీలను, అభ్యర్థులను పూర్తిగా తిరస్కరించాలి.జాతీయ ఓటర్ల దినోత్సవం రోజు తమ మేలుకోసం ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించాలని సంకల్పం చేయాల్సిన అవసరం ఉంది. యువత తమ తొలి ఓటు వేయడం ద్వారా దేశ భవిష్యత్ తీర్పును ప్రభావితం చేయాలి.ఓటు హక్కు విలువైనది, దాని గొప్పతనం కాపాడాలంటే ప్రతిఒక్కరూ విధిగా ఓటు వేయాలి. కానీ కొంతమంది, ఎన్నికల రోజు సెలవు రోజుగా గడపడం బాధ్యతారాహిత్యం. ఓటు వేసిన వారికే దేశ అభివృద్ధి గురించి ప్రశ్నించే హక్కు ఉంది. కాబట్టి ఓటు వేయడం పౌరుని మౌలిక బాధ్యత.

**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఓటరూ ఈ ప్రతిజ్ఞ చేయాలి:**

1. నేను ప్రతి ఎన్నికలో కచ్చితంగా ఓటు వేస్తాను.2. డబ్బు, మద్యం లేదా ఉచిత పథకాల కోసం నా ఓటు అమ్ముకోను.3. కులం, మతం చూడకుండా సమర్థ నాయకత్వాన్ని మాత్రమే ఎంచుకుంటాను.4. అవినీతి, నేర రాజకీయ పార్టీల అభ్యర్థులకు దూరంగా ఉంటాను.5. నా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తు కోసం నిజాయితీగా ఓటు వేస్తాను.ఓటు హక్కు కేవలం ఓటర్ల హక్కు మాత్రమే కాదు, అది మన దేశ భవిష్యత్తు కోసం వేసే మార్గం అని గుర్తించాలి. ప్రతి పౌరుడు "స్వేచ్ఛగా ఓటు వేయండి, దేశాన్ని గౌరవించండి" అనే సందేశాన్ని నమ్మి ఆచరించాలి. స్వచ్ఛమైన ప్రజాస్వామ్యం కోసం మన ఓటు మార్గదర్శకంగా నిలవాలి.ప్రలోభాలకు తలొగ్గకుండా, మంచి నాయకత్వం కోసం ఓటు వేద్దాం!డా. రామకృష్ణ కొలికిపోగుప్రొఫెసర్, ఐ.టి., సీబీఐటీ, హైదరాబాద్9912807907

## నిరుపేద చేనేత కార్మికునికి అండగా నిలిచిన మోత్కూర్ పద్మశాలి సంఘం నాయకులు



మోత్కూర్, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): మోత్కూర్ మున్సిపాలిటీలోని ఇటీవల చనిపోయిన నిరుపేద చేనేత కార్మికుడు పోచం రామచంద్రయ్య కుటుంబానికి మోత్కూర్ పట్టణ పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో 75 కేజీల బియ్యం 18 వేల రూపాయలు ఆర్థిక సహాయం శుక్రవారం రోజున అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గంగుల రాములు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య మోత్కూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్ జల్ది సోమయ్య గుర్రం అంబదాస్ పోచం రాజు రేగోటి లక్ష్మీనారాయణ భాస్కర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని విజయవంతం చేయాలి : పల్లగొర్ల మోదీరాందేవ్



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో వచ్చే నెల ఫిబ్రవరి 6,7న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు, బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నా జాతీయ సెమినార్లు కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని బడ్జెట్లో విద్యార్థులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బడ్జెట్లో బీసీలకు 2 లక్షల కోట్లు కేటాయించాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నాయి, ఈ ప్రభుత్వాలు,దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు, విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమాష్టలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్చార్జులు 3,000 లకు పెంచాలని బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తాం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు బీసీ బిల్లుకు మద్దతు తెలపకపోతే రాష్ట్ర ప్రభుత్వాని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు వేముల అనిల్ కుమార్, శరత్ యాదవ్, వట్టెం మధు, మహేష్,ఎలేష, రాజు గౌడ్, భాస్కర్, చంటి ముదిరాజ్, విజయ్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మంత్రులు సీతక్క సురేఖ ఎంపీ బలరాం నాయక్



వరంగల్,(శుభోదయం):మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితి రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,పర్యావరణ,అటవీ,దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ,ఎంపీ బలరాంనాయక్,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.లకు గిరిజన పూజారులు,ఎండోమెంట్ అధికారులు సన్నాయి,డోలువాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు

## పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్): జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారంనాడు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు విశ్వనాథ్ ,రజిత ,లక్ష్మి ఆధ్వర్యంలో పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఓటింగ్ లో ఎలా పాల్గొనాలో అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటర్ స్లిప్పు లతో బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రెండు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. 480 మంది విద్యార్థులు తమ ఓటు



హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని , ఎన్నికల సమయంలో ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశం నాగరాజు, అంజాగౌడ్ , ప్రవీణ్ కుమార్ యాదయ్య, రియాజ్, అనిల్ , నింగప్ప , కృష్ణ కాంత్ ,మోహన్ రావు, వేణుగోపాల్ రెడ్డి , శ్రవణ్ రవికాంత్ జకేరా, పద్మ , కవిత శోభ పాల్గొన్నారు.

## మెరుగైన సేవల సౌలభ్యం కోసమే మండలాల ఏర్పాటు..!
### మంత్రులు కొండ సురేఖ సీతక్క



వరంగల్, (శుభోదయం న్యూస్ ): ములుగు జిల్లా అభివృద్ధి కోసం సమ్మక్క సారలమ్మలా పనిచేస్తామని,మల్లంపల్లి గ్రామ ప్రజల సుదీర్ఘ 10 సంవత్సరాల పోరాట ఫలితంగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేశారని పర్యావరణ,అటవీ,దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితి రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.మల్లంపల్లి మండలం గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో శుక్రవారం,ఎంపీ బలరాం నాయక్,జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్,డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్,డి సి సి బి చైర్మన్ మార్నేని రవీందర్,అదనపు కలెక్టర్ మహేందర్ జి,ఆర్డిఓ వెంకటేష్ లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రులు ప్రారంభించారు.ఈ సందర్భంగా




మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ..పోరాటాలతోని సమస్యలు పరిష్కారం అవుతాయని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సైతం సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ ప్రజల కల సోనియాగాంధీ నెరవేర్చారని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం మంత్రి సీతక్క తాను సమ్మక్క సారలమ్మ లాగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలు అమాయకులు కారని గతం ప్రభుత్వంలో నాయకులు మోసపురమైన వాగ్దానం ఇవ్వడంతోనే రాష్ట్ర ప్రజలు మా ప్రభుత్వం ఏర్పాటుకు పట్టం కట్టారని అన్నారు.రానున్న రోజులలో ములుగు జిల్లా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 10 సంవత్సరాల మల్లంపల్లి ప్రజల సుదీర్ఘ పోరాటన్ని గుర్తించి ముఖ్యమంత్రి మండలం ఏర్పాటు చేశారని, శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇచ్చిన హామి అని అన్నారు.మల్లంపల్లి గ్రామాల ప్రజల సమిష్టి పోరాట ఫలితంగానే మండల ఏర్పాటు జరిగిందని,రానున్న రోజులలో మల్లంపల్లి మండలంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను ఎన్నటికీ మర్చిపోలేదని ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు.నూతన మండల పరిధిలోని ఉమర్ ఖాన్ భూములకు సంబంధించిన విషయంలో జిల్లా కలెక్టర్ తో చర్చించి అర్హులైన పేదలకు భూమి పట్టాలను చేస్తామని అన్నారు.మండలం లోని అన్ని గ్రామాలలో పలు రకాల పంటలు పండిస్తున్న రైతులకు రెండు పంటలు పండించే విధంగా సాగునీరు అందజేస్తామని,మండలంలో మార్కెట్ యాడ్ కోసం ఎంపీ ఫండ్ నుండి 50 లక్షలు కేటాయించాలని మంత్రి సీతక్క ఎంపి బలరాం నాయక్ ను కోరారు.గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామసభలను ఏర్పాటు చేశామని,కొందరు కావాలనే అలజడి సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం రైతు సాగు చేసుకునే భూములకు కాకుండా పలు రకాల భూములకు రైతుబంధు అందజేశారని,అలాంటి పరిస్థితి తిరిగి రాకుండా నిజమైన రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేయడంతో పాటు రైతుభరోసా ఇస్తామని అన్నారు.గత ప్రభుత్వం మహిళలు అభయహస్తం కింద పొదుపు చేసుకోగా పావుల వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి మహిళల రుణాలను పలు పథకాలకు వాడకం అట్టి డబ్బులు నేటి ప్రభుత్వం చెల్లిస్తున్నదని,మాట ఇస్తే తప్పకుండా మరో రెండు పథకాలను అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నదని, మల్లంపల్లి మండలాన్ని జేడి మండలం గా నామకరణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్,ఎమ్మార్వో విజయభాస్కర్,పిఏసిస్ చైర్మెన్ బొక్క సత్తిరెడ్డి,మల్లంపల్లి జాక్ చైర్మెన్ గోల్కొండ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వెల్వర్తి గ్రామ పంచాయతీకి కంప్యూటర్ బహుకరణ




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన అమెరికాలో స్థిరపడిన శీలోజు దుర్గాప్రసాద్-కవితలు 63,000 వేల రూపాయల విలువగల కంప్యూటర్ మరియు ప్రింటర్ లను ఆయన అన్నయ్య శీలోజు ఆంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కి ఎంపీడీవో జితేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వీసం నరేందర్ లకు అందజేశారు. ఆంజనేయులును ఎంపీడీవో, సెక్రెటరీ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి కంప్యూటర్ సౌకర్యం లేని విషయాన్ని మా తమ్ముడు దుర్గాప్రసాద్ కు సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి ఈ కంప్యూటర్ ను బహుకరించారని తెలియజేశారు.

## ఘర్షణ వాతావరణంలో గ్రామసభ



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) ప్రజా పాలనలో భాగంగా వెల్వర్తి గ్రామంలో వలిగొండ మండల ఎంపీడీవో జితేందర్ రెడ్డి అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి జగన్నాధరావు సమక్షంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లకు సంబంధించిన దరఖాస్తుదారుల పేర్లు చదివి వినిపించారు. లిస్టులో పేర్లు లేని వారు అధికారులపై ఆందోళనకు దిగగా ఘర్షణ వాతావరణం నెలకొంది,ముఖ్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మహిళలు అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం అధికారులు చొరవ చేసుకొని ఎవరైనా దరఖాస్తు చేసుకోనివారు, పేర్లు రానివారు ఉంటే వారికి గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వి. నరేందర్, వ్యవసాయ శాఖ ఏఈఓ సాయి, ఈసీ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ సుకీర్తి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, మాజీ సర్పంచులు బతేపు అంజయ్య, మల్లం శ్రీనివాస్, పసల అన్నమేరి శౌరి, మాజీ ఎంపిటిసి లు గుండు శేఖర్, ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, గ్రామ సీనియర్ నాయకులు కలుకూరి రాములు, చెవ్వ వెంకటేశం, బూడిది పాపయ్య, కలుకూరి చంద్రయ్య, నానమాల ఉప్పలయ్య, నాగిళ్ల యాదగిరి, మల్లం నరేష్, కూచిమల్ల నాగేష్, బైరు సైదులు, పిట్టల గణేష్, ఎడవల్లి నరసింహ, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొండగడపలో బాధిత కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే పరామర్శ



మోత్కూరు, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): ఇటీవల మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు కుటుంబ సభ్యులను కోల్పోయి తీవ్ర గాయాలతో బయటపడిన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప లో కృష్ణమూర్తి వారి కొడుకు వెంకన్న ను పరామర్శించిన.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించారు.వారిని ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. మోత్కూరు మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి గుర్రం కవిత, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గుండాగోని రామచంద్రు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కారు పోతుల వెంకన్న, అన్నెపు పద్మ, ఎక్స్ అఫిషియో మెంబెర్ ఆనందమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, లెంకల వేణు,మెంట నాగేష్, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సభను బహిష్కరించిన గ్రామస్తులు





వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డ్స్,ఇంద్రమ్మ భరోసా,రైతు రుణమాఫీ,గతపంట రైతు భరోసా కూడా కొత్త పింఛన్లు, ఇవ్వాలని గ్రామానికి వచ్చిన అధికారులను గ్రామ ప్రజలు గట్టిగా నిలదీయడం జరిగినది.దీనికి వివరణగా అధికారులను నిలదీయగా ఏం అడిగినా పైనుండి ప్రభుత్వమే నిర్ణయిస్తాదని చెప్పడం జరిగినది, అధికారులు సరిగా వివరాలు తెలపకపోవడం వల్ల గ్రామ ప్రజలు గ్రామసభను బహిష్కరించడం జరిగినది.

## ఇది మన హక్కు క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించిన పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు చేతుల మీదుగా ఆవిష్కరణ



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి(శుభోదయం న్యూస్) : ఇది మన హక్కు డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ రామగుండం ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు"..ఈరోజు రామగుండం మున్సిపల్ కార్యాలయం లో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ,..రామగుండం ట్రాఫిక్ కార్యాలయంలో ఏసీపి నరసింహులు తో "ఇది మన హక్కు"డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించడం




జరిగింది..ఈ కార్యక్రమంలో "ఇది మన హక్కు మేనేజింగ్ డైరెక్టర్ వడ్లకొండ మహేందర్ గౌడ్""కడమండ శ్రీహరి,నామతాబాద్ కిరణ్ జి, బుర్రి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐటిలో కంప్యూటర్ సొసైటీ అఫ్ ఇండియా క్లబ్ ప్రారంభోత్సవం




హైదరాబాద్, శుభోదయం న్యూస్ : చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈరోజు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా స్టూడెంట్ క్లబ్‌ను ప్రారంభించింది, ప్రారంభించారు. ఇది విద్యార్థులలో ఆవిష్కరణ మరియు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగు.ప్రారంభోత్సవ వేడుకలకు శ్రీ సి సుధాకర్ చైర్మన్ సిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్, డాక్టర్ ఎవి కృష్ణ ప్రసాద్, సిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ వైస్ చైర్మన్ మరియు డాక్టర్ డి వి రమణ సెక్రటరీ సిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ పాల్గొన్నారు. వర్ధమాన ఇంజనీర్ల సాంకేతిక మరియు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంలో సి ఎస్ ఐ వంటి క్లబ్ యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ సభ్యులు




పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు ప్రసంగిస్తూ, "ఈ స్టూడెంట్ క్లబ్ మా విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను అన్వేషించడానికి, వాస్తవ-ప్రపంచ ప్రాజెక్టులలో సహకరించడానికి మరియు వారి ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇది వారి అకడమిక్ లెర్నింగ్‌ను పరిశ్రమ అంచనాలతో సమలేఖనం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఈ స్టూడెంట్ క్లబ్ వర్క్‌షాప్‌లు, హ్యాకథాన్‌లు, గెస్ట్ లెక్చర్‌లు మరియు సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకుంది, విద్యార్థులు సాంకేతికత మరియు ఆవిష్కరణలలో రాణించడానికి శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడం.ఈ క్లబ్ కన్వీనర్ ప్రొఫెసర్ రామకృష్ణ కొలికిపోగు మాట్లాడుతూ విద్యార్థులకు వర్క్‌షాప్‌లు, హ్యాకథాన్‌లు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌ల ద్వారా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వేషించడానికి మరియు వారి సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే అవకాశాలను క్లబ్ కల్పిస్తుందని అన్నారు. ఈ క్లబ్ కోఆర్డినేటర్ డా.బి.వీరజ్యోతి యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.

## : 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ పుస్తకాలు మానకొండూరు ఎమ్మెల్యేకు, తిమ్మాపూర్ ఎం ఆర్ ఓ, సీఐ, ఎస్సై లకు అందజేత
### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపెల్లి సతీష్ ఆధ్వర్యంలో




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) : మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ మరియు తిమ్మాపూర్ మండలం ఎమ్మార్వో, ఎంపీడీవో, సీఐ, ఎస్సైలకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ సమక్షంలో జిల్లా సలహాదారులు రెడ్డి గాని రాజు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పుస్తకాలను అందించారు........, 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ పుస్తకాలు ఆల్ ఇండియా అంబేద్కర యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్ తెలుగులో ప్రచురించడం జరిగింది అట్టి పుస్తకాలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన







సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపెల్లి సతీష్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ సమక్షంలో జిల్లా గౌరవ సలహాదారులు రెడ్డి గాని రాజు గారు భారత రాజ్యాంగ పుస్తకాలను మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ తిమ్మాపూర్ మండలం ఎమ్మార్వో విజయ్ కుమార్ ఎంపీడీవో విజయ్ కుమార్ సీఐ స్వామి ఎస్సై వివేక్ గార్లకు భారత రాజ్యాంగ పుస్తకాలు అందించి భారత ప్రజలందరికీ భారత దేశ రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ ను ప్రజలందరికీ తెలియజేయాలని రాజ్యాంగం ద్వారా వచ్చే హక్కులు ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు స్పందించిన మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ తిమ్మాపూర్ మండలం ఎమ్మార్వో, ఎంపీడీవో, సీఐ, ఎస్సై గార్లు తెలుగులో వ్రాసిన భారత రాజ్యాంగం పుస్తకాలను గ్రామ గ్రామాన ప్రతి ఇంట్లో ఉండే విధంగా ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగే విధంగా చూస్తామని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ప్రజలందరి వారిని వారి ఆశయాలు వారి ఆలోచన విధానం చాలా గొప్పది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంమరియు కాంగ్రెస్ నాయకులు అల్వాల శంకర్, సముద్రాల లక్ష్మణ్, నగునూరి శ్రీనివాస్,చిరంజీవి, అల్వాల కుమార్, అల్వాల సంపత్, ఏ . అనిల్, చంద్రమౌళి,కవ్వంపెల్ళి నాగరాజు, కవ్వంపెల్లి సంపత్, రెడ్డి గాని మొగిలి, కే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి పులిహూర ప్యాకింగ్ మిషన్ బహుకరణ





పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.హైదరాబాద్ కూకట్ పల్లి కి చెందిన పోతేదార్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులు సుష్మా,వీరభద్రయ్య,రేణుక,అయాన్ సాయి,శుక్రవారం వనదుర్గమ్మ దేవస్థానానికి పులిహూర ప్యాకింగ్ మిషన్ బహుకరించారు.ఈసందర్భంగా వారు ఏడుపాయల దుర్గమ్మను దర్శించు కున్నారు.ఆలయ అర్చకులు శంకర్ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేశారు.సిబ్బంది సూర్య శ్రీనివాస్,సాయిబాబా తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సమావేశంలో పాల్గొన్న.... మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు



మోత్కూరు, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత దీర్ఘకాలిక రుణాలువీలైనంత వరకు రాయితీ కల్పించి చేయాలని. మరియు చనిపోయిన ఖాతాదారులకు గతంలో మాదిరిగా రూ.10,000/- ఆర్థిక సహాయం కల్పించాలని రుణ మాఫీ అయిన మరియు కొత్త రైతులకు ఎక్కువ మొత్తం లో క్రాప్ లోన్ ఇచ్చుట గురించి బడ్జెట్ అడగడం జరిగింది, మరియు గొర్రెల,ట్రాక్టర్,మార్టిగెజి లోన్ లు అప్లై చేసిన 15 రోజుల్లో ఇవ్వాలని కొరడమైనది. ఇందుకు గాను జిల్లా బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్ని విషయాలకు సానుకూలంగా స్పందించారు.

## కేజ్రీవాల్ హత్యకు కేంద్రం కుట్ర: ఆప్ సంచలన ఆరోపణలు



ఢిల్లీ: తమ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను అంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు కుట్ర పన్నారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. ఢిల్లీ సీఎం అతిషి, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ మీడియాతో మాట్లాడుతూ.. ఆ కుట్రలో భాగంగానే కేజ్రీవాల్ రక్షణ కోసం పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన భద్రతా బృందాన్ని బీజేపీ సారథ్యంలోని కేంద్ర సర్కార్? ఉపసంహరించిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే ఈ అంశంపై స్పందించాలని.. కేజ్రీవాల్‌కు పంజాబ్ ప్రభుత్వం కల్పించిన భద్రతను పునరుద్ధరించాలన్నారు. కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు కలిగించడానికి ఇప్పటి వరకు జరిగిన దాడులపై విచారణ జరిపించాలని అప్ సీఎంలు డిమాండ్ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కనుసన్నల్లో ఢిల్లీ పోలీసులు పనిచేస్తున్నారని అతిషి, భగవంత్ మాన్ మండిపడ్డారు. కేజ్రీవాల్‌పై పదేపదే దాడులు జరుగుతున్నా కానీ వారు పట్టించుకోవడం లేదని.. అందుకే వారిపై తమ పార్టీకి నమ్మకం లేదంటూ వారు చెప్పుకొచ్చారు. దీనిపై తాము కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ కూడా రాశామని పేర్కొన్నారు.

## లోకేష్ కోసమే బాబు దావోస్ పర్యటన




విజయవాడ: మంత్రి నారా లోకేష్‌ను ప్రమోట్ చేయడానికే చంద్రబాబు దావోస్ వెళ్లారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ నాయకులు దేవినేని అవినాష?. లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలన్న ఆకాంక్షతో ప్రచారం చేస్తున్నారు. ప్రజాధనంతో దావోస్‌లో ఎంజాయ్ చేస్తాం అంటే చూస్తూ ఊరుకోము అంటూ హెచ్చరించారు. తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీలో 29 అనుబంధ సంఘాలకు అధ్యక్షులు నియామకం జరిగింది. అధ్యక్షులుగా నియమితులైన వారిని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ అభినందించారు. ఈ క్రమంలో చంద్రబాబు , లోకేష్ దావోస్ పర్యటనపై దేవినేని అవినాష్ స్పందించారు. ఈ సందర్బంగా అవినాష్ మాట్లాడుతూ..'చంద్రబాబు ఆయన కొడుకు 100 కోట్ల ప్రజాధనంతో దావోస్ పర్యటనకు వెళ్లారు. రూపాయి పెట్టుబడి తీసుకురాలేని దావోస్ పర్యటన వల్ల ఈ రాష్ట్రానికి ఒరిగిందేమిటి?. నారా లోకేష్‌ను ప్రమోట్ చేయడానికే చంద్రబాబు దావోస్ వెళ్లాడు. లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలన్న ఆకాంక్షతో ప్రచారం చేస్తున్నారు. దావోస్ పర్యటన వల్ల ఏయే పెట్టుబడులు వచ్చాయో ప్రజలకు చెప్పాలి. మహారాష్ట్ర, తెలంగాణ వేల కోట్ల ఒప్పందాలు చేసుకున్నాయి. కానీ, ఆంధ్రప్రదేశ్ ఎటువంటి ఒప్పందాలు చేసుకోలేదు. చంద్రబాబు ఐదు సార్లు దావోస్ వెళ్లినా.. వైఎస్ జగన్ ఒక్కసారి వెళ్లిన పర్యటనతో సమానం. వైఎస్ జగన్ దావోస్ పర్యటనలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు తెచ్చారు. రాష్ట్రాన్ని వైఎస్ జగన్ అన్ని విధాలా అభివృద్ధి చేశారని మేం గర్వంగా చెప్పగలం. చంద్రబాబు, లోకేష్‌కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు తేవాలి. ప్రజాధనంతో ఎంజాయ్ చేస్తాం అంటే చూస్తూ ఊరుకోం. ప్రజల్లోకి వెళ్తే పథకాలు గురించి నిలదీస్తారని వెళ్లడమే మానేశారు. సోషల్ మీడియాలో టీడీపీ, జనసేన మధ్య వార్ జరుగుతోంది. తూర్పు బైపాస్‌పై ప్రకటనలు ఇచ్చిన కూటమి నేతలు ఇప్పుడు దాన్ని పక్కన పెట్టేశారు. కూటమి నేతలు ఎందుకని ఇక్కడి ప్రజల మీద కక్ష కట్టారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, బెజవాడ ఎంపీ కలిసి కేంద్ర పెద్దలతో మాట్లాడి తూర్పు బైపాస్‌కి ఒప్పించాలి. కూటమి నేతలు ప్రతీ పనిలో కలెక్షన్లు వెతుక్కుంటున్నారు. కమీషన్, కరప్షన్ ఎజెండాతో ముందుకు వెళ్తున్నారు. తూర్పు నియోజకవర్గంలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. జగ్గయ్యపేటలో దొరికిన గంజాయిపై కూటమి నేతలు మాట్లాడాలి. గంజాయి నిర్మూలన చేస్తామని చెప్పిన నేతలు ఇప్పుడు గంజాయి ఎక్కడి నుంచి వస్తుందో తేల్చాలి. చంద్రబాబు హయంలో కాలనాగులు మళ్లీ పడగ విప్పుతున్నారు. పేద వారిని దోచుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. పేదల పక్షాన వైఎస్సార్‌సీపీ నిలబడుతుంది' అని కామెంట్స్ ఇచ్చారు.

## గౌతమ్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట



ఢిల్లీ: వైఎస్సార్‌సీపీ నాయకుడు గౌతమ్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. గౌతమ్ రెడ్డికి సు?ప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. విచారణ సందర్బంగా కూటమి సర్కార్ పెట్టిన కేసుల్లో సెక్షన్లను చూసి సుప్రీంకోర్టు ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వైఎస్సార్‌సీపీ నేత గౌతమ్ రెడ్డిపై కూటమి సర్కార్ అక్రమంగా హత్యాయత్నం కేసు పెట్టింది. ఈ నేపథ్యంలో గౌతమ్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గౌతమ్ రెడ్డి పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్దివాల, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం విచారణ జరిపింది. గౌతమ్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే, న్యాయవాది అల్లంకి రమేష్ వాదనలు వినిపించారు. వాదనల సందర్భంగా.. కేసులో సెక్షన్లను చూసి ధర్మాసనం ఆశ్చర్యపోయింది. అనంతరం ధర్మాసనం.. దాడి చేసిన వ్యక్తే బెయిల్‌పై ఉన్నప్పుడు కుట్ర చేశారన్న గౌతమ్‌రెడ్డిని విచారించాలి కదా?. ఈ కేసులో నిందితులంతా బెయిల?పైనే ఉన్నారు. ఈ కేసు మెరిట్‌లోకి వెళ్లడం లేదు. కుట్రను మీరు విచారణలో తేల్చండి అని పేర్కొంది. ఈ క్రమంలో గౌతమ్ రెడ్డికి షరతులతో కూడిన ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది.

## భారత్‌లో మంకీపాక్స్ కేసు నమోదు.. ఎక్కడంటే




బెంగళూరు : భారత్‌లో తాజాగా మరో మంకీ పాక్స్ కేసు నమోదైంది. దుబాయ్ నుంచి భారత్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడిలో మంకీ పాక్స్ లక్షణాలు వెలుగులోకి వచ్చాయి. జనవరి 17న బాధితుడు దుబాయ్ నుంచి భారత్‌లోని కర్ణాటక రాష్ట్రం మంగళూరు నగరానికి వచ్చాడు. వచ్చిన కొద్ది రోజులకే అతడి శరీరంపై దద్దుర్లు, జ్వరంతో పాటు ఇతర మంకీ పాక్స్ లక్షణాలు కనిపించాయి. వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. సదరు ఆస్పత్రి వైద్యులు బాధితుడి లక్షణాలపై అనుమానం రావడంతో కర్ణాటక వైద్యఆరోగ్యశాఖకు సమాచారం అందించారు. అప్రమత్తమైన వైద్యఆరోగ్యశాఖ బాధితుడి రక్త నమోనాలను సేకరించారు. వాటిని పూణేలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. ల్యాబ్‌లో బాధితుడికి మంకీ పాక్స్ సోకినట్లు తేలింది. ప్రస్తుతం బాధితుడు, అతని కుటుంబ సభ్యుల్ని ఐసోలేషన్ వార్డ్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. మంకీపాక్స్ నమోదు కావడంపై వైద్యులు స్పందించారు. కోవిడ్-19తో పోలిస్తే మంకీపాక్స్ ప్రమాద తీవ్రత చాలా తక్కువ. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎయిర్‌పోర్టులో మంకీ పాక్స్ సోకిన బాధితుణ్ని ఎవరు ఆలింగనం చేసుకున్నారో.. వారందరిని ఐసోలేషన్ వార్డ్‌కు తరలించాం. త్వరలో వారిని డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు వెల్లడించారు.

# సంపన్నుల రాజ్యం!



మొన్ననే ఆక్స్‌ఫామ్ నివేదిక విడుదలైంది. మానవజాతి చరిత్రలో ఇంతకుముందెన్నడూ ఎరగని అసమానతలపర్వం ఇప్పుడు సమాజాన్ని కలవరపెడుతున్నది. ప్రపంచంలో సంపదంతా ఒకవైపు పోగుపడు తుండగా, పేదరికం, దారిద్ర్యం దానికి రెండింతలు వేగంగా అభివృద్ధి చెందుతున్నది.ఇది ఆందోళన కలిగించే అంశం. ప్రతి ఏడాదిలాగే ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం) వార్షిక సమావేశం ప్రారంభమయ్యే రోజు ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ సంస్థ అసమానతలపై ఓ నివేదికను విడుదల చేస్తుంది. ప్రపంచీకరణ సంస్కరణలు ప్రారంభమైన 1990వ దశకం నుంచి పేదల జీవితాల్లో ఎలాంటి మార్పురాలేదని, కోటీశ్వర్ల సంపద మాత్రం అమాంతం పెరిగిపోయిందని నివేదిక పేర్కొంది. ప్రపంచ కోటీశ్వరుల జాబితాలో 2024 సంవత్సరంలో 204 మంది చేరారు. అంటే వారానికి సగటున సుమారు నలుగురు వ్యక్తులు కుబేరులవుతున్నారన్నమాట. ప్రపంచంలోని అత్యంత సంపన్నులైన పదిమంది సంపద కరోనా మొదలైనప్పటి నుంచీ ఇప్పటివరకు మధ్య కాలంలో రెట్టింపు కాగా, ప్రపంచ జనాభాలో తొంభైతొమ్మిది శాతం ఆదాయం అదేకాలంలో పడిపోయింది. ప్రజలు పనుల్లేక పస్తులున్నారు. పైసల్లేక విలవిల్లాడారు. ఈ పదిమంది సంపద మాత్రం రోజుకు సగటున రూ.8.60లక్షల చొప్పున పెరిగింది. ప్రపంచ జనాభాలో సుమారు ఇరవై ఐదు లక్షల మంది దగ్గర యాభై లక్షల కోట్ల డాలర్ల సంపద పోగైంది.ఎందుకీ కోటీశ్వరుల సంఖ్య పెరుగుతోంది? కార్మికులను చేస్తున్న దోపిడీ ప్రభుత్వాలు వారికి అండగా నిలవడమే కారణం. సంపదలో 36శాతం వారసత్వం నుంచి వచ్చిందే. 'కోటీశ్వరుల సంపద మాత్రమే పెరగలేదు, దీంతోపాటు ఆర్థికరంగంపై వారి పెత్తనం కూడా పెరుగుతోంది' అని ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితాబ్ బెహర్ చెప్పిన మాటల్ని తేలిగ్గా తీసుకోకూడదు, ఎందుకంటే, ఈ రోజు ప్రపంచ దేశాల్ని పన్నులు, సుంకాల రూపంలో పీల్చి పిప్పిచేస్తున్న అగ్రరాజ్యం, దానికి కుబేరుడు ప్రెసిడెంట్ అయ్యాడు. ఆయనకు మద్దతిచ్చిన ప్రపంచంలో అత్యంత సంపన్నుడు 'ఎక్స్' అధినేత ఎలాన్‌మస్క్ ఇతను రాబోయే కాలంలో ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను నడుపుతారని వస్తున్న వార్తల్లో ఆశ్చర్యం లేదు. రాష్ట్రాలు, దేశాలు, ఖండాల్లోని ఆర్థిక అసమానతల్లో తేడాలుండొచ్చు, మూలం మాత్రం పెట్టుబడిదారీ విధానమేనన్న సంగతి మరవకూడదు. మన దేశంలో చూస్తే అసమానతలు పెరగడానికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ప్రధాన కారణం. కార్పొరేట్ల స్వప్రయోజనాల కోసం పాటుపడటం, వారికి లబ్ది చేకూర్చే విధంగా చట్టాల్ని తీసుకురావడం, రూల్స్‌ని రూపొందించడం, యథేచ్ఛగా సాగుతున్న అవినీతికి వంతపడటం. ఇంకా ప్రమాదకరమైన అంశం ఏమిటంటే? పాలకులే ఏకంగా బడా పారిశ్రామికవేత్తలతో మిలాఖత్ అవ్వడం. ఇలాంటి నాయకులు దేశాన్ని ఏలుతుంటే సంపద కొద్దిమంది వద్దే కేంద్రీకరణ కాకుండా ఎలావుంటుంది?ఇప్పుడు భారత్‌లో జరుగుతున్నది కూడా అదే. మోడీ ఈ పదేండ్ల పాలన చూస్తే సంపద కేంద్రీకరణ విషయంలో అసమానతలు గరిష్ట స్థాయికి చేరి ధనవంతులు కుబేరులయ్యారు. 2022-23 నాటికి దేశంలో అత్యంత సంపన్నులుగా ఉన్న ఒక్కశాతం మంది సంపద 22.6శాతం నుండి నలభై శాతానికి ఎకబాకింది. చారిత్రకంగా ఇది అత్యధిక పెరుగుదల. బ్రిటీష్‌వలస పాలన కాలం కన్నా మోడీ హయాంలోనే ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయని ఒక అధ్యయనం వివరించింది. నేలచూపులు చూస్తున్న వినిమయ వస్తు పరిశ్రమ, తలసరి రుణాల పెరుగుదల, పొదుపు రేటు తగ్గడం ఈ వాస్తవానికి బలం చేకూర్చే అంశాలు. స్వాతంత్ర్యం ఆవిర్భవించినప్పటి నుంచి పాలకవర్గాలు చేస్తున్న స్వప్రయోజిత నిర్ణయాలు కార్పొరేట్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి.కానీ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆస్థానంలో అదనంగా కులం, మతం, ప్రాంతం చేరాయి. ఇవి ప్రజల్ని విభజించి పాలించే విధానానికి దోహదం చేస్తున్నాయి. నేడు కేంద్ర పాలకులు అదానీ, అంబానీలాంటి కార్పొరేట్లకు కట్టబెట్టే భూగర్భ గనులు, విమానాశ్రయాలు, రైల్వేలు, టెలికాం, విద్యుత్ ఇవన్నీ కూడా భారత ప్రజలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా భారాలు వేసే చర్యలే! పాలకులు అనుసరిస్తున్న ప్రపంచీకరణ విధానాల ఫలితమే అసమానతల స్థాయి పెరగడానికి కారణం. ఇది పేదరికాన్ని మరింత పెంపొదిస్తున్నది. ఉపాధిని కబళిస్తున్నది. ఉద్యోగాల ఊసే లేకుండా చేస్తున్నది. ప్రజల్ని మరింత దారిద్ర్యానికి దిగజారుస్తున్నది.గతంలో ఎన్నడూ లేని విధంగా అదానీ,అంబానీ లాంటి కార్పొరేట్ దిగ్గజాలకు రూ.పదహారు లక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాల్ని మాఫీ చేసింది మోడీ సర్కార్. ఈ డబ్బంతా ఎవరిది? ప్రజలదే కదా. అందుకే ప్రపంచ ఆకలిసూచీలో మన దేశానిది నూట ఐదవ స్థానం.

# బీజింగ్ డిక్లరేషన్ అమలు కావాలి



స్త్రీ, పురుష సమాన భాగస్వామ్యం లేకుండా భూమిపై మానవజాతి ఉనికి అసాధ్యం. భూమిపై మానవజాతి ఉనికి పురుషుడి కంటే స్త్రీకి చాలా అవసరమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే ఆమె మరో మనిషికి జన్మనిస్తుంది కాబట్టి. మానవజాతి కొనసాగింపుకోసం ఆడపిల్లలను రక్షించి, గౌరవించి, సమాన అవకాశాలు కల్పించి ముందుకు సాగాలి. కొన్నిచోట్ల ఆధునిక నాగరికతల ఆడపిల్లలు భ్రూణహత్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, వరకట్న మరణాలు మొదలైన వాటికి గురవుతున్నారు. వీటన్నింటిని రూపుమాపడానికి వచ్చిందే 'జాతీయ బాలికల దినోత్సవం'. బాలికల దినోత్సవాన్ని నిర్వహించడం వెనుక పెద్దచరిత్ర ఉంది. 1995లో బీజింగ్ జరిగిన మహిళల ప్రపంచ సదస్సులు, బీజింగ్ డిక్లరేషన్, ప్లాట్‌ఫారం ఫర్ యాక్షన్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇది మహిళలకు మాత్రమే కాకుండా బాలికల హక్కులను ముందుకు తీసుకెళ్లే అత్యంత ప్రగతిశీల విషయం. బీజింగ్ డిక్లరేషన్ అనేది ప్రత్యేకంగా బాలికల హక్కులపై దృష్టిసారిస్తుంది. ఈ రోజు ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి, వారి మానవ హక్కులను నెరవేర్చే దిశగా వారిని శక్తివంతం చేయడంపై దృష్టి సారించింది. అణగారిన బాలికల హక్కుల తరపున ఒక గొంతు మాట్లాడాలనేదే ఈ రోజు ప్రాముఖ్యత. బాలికలకు మెరుగైన ఆరోగ్య సేవలు, విద్యలో సమాన అవకాశాలు లింగ ఆధారిత వివక్ష, బాలికలపై హింసలేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. యుక్తవయసులో ఉన్న బాలికలు ఈ క్లిష్టమైన నిర్మాణ సంవత్సరాలలో మాత్రమే కాకుండా వారు స్త్రీలుగా పరిపక్వం చెందుతున్నప్పుడు, చెందిన తర్వాత కూడా సురక్షితమైన, విద్యావంతులైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా చేస్తుంది. బాలికలకు యుక్తవయసులో సమర్థవంతంగా మద్దతు ఇస్తే బాలికలు ప్రపంచాన్ని మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. ఈనాటి సాధికారత కలిగిన బాలికలుగా, రేపటి సలహాదారులుగా, ఇంటి పెద్దలుగా, కార్మికులుగా, తల్లులుగా, వ్యవస్థాపకురాలుగా, రాజకీయ నాయకులుగా, ఇంకా ఎన్నోరంగాలలో మంచిచెడు ఆలోచించి ముందంజ వేయగలరు. యుక్తవయసులో ఉన్న బాలికలు గ్రహించిన శక్తిజ్ఞానం అనేది పెట్టుబడిగా వారి హక్కులను సమర్థిస్తుంది. మరింత సమానమైన సంపన్నమైన భవిష్యత్తును రేపటి వారి తరానికి వాగ్దానం చేస్తుంది. ఇందులో వాతావరణ మార్పు, రాజకీయ సంఘర్షణ, ఆర్థిక అభివృద్ధి, వ్యాధుల నివారణ, సమస్యలను పరిష్కరించడంలో సగం మానవాళి సమాన భాగస్వామ్యం కలిగి ఉంటుంది. ఇందులో భాగంగానే సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ధైర్యంగా ఉండటమే కాకుండా భవిష్యత్తు కోసం ఆశాజనకంగా ఉంటారని ఇటీవల విశ్లేషణలు చెబుతున్నాయి. అబ్బాయిల కంటే అమ్మాయిలు అన్ని రంగాల్లో తమను బాగా నిరూపించుకుంటున్నారు. వారి కృషి, అంకితభావం కారణంగా వారు అంతరిక్షంలోకి కూడా వెళ్లారు, వెళ్లగలుగుతున్నారు. వారు మరింత ప్రతిభావంతులుగా, విధేయులుగా, కష్టపడి పని చేసేవారుగా, కుటుంబం బాధ్యత వహిస్తారు. అంతేకాకుండా అమ్మాయిలు తమ తల్లిదండ్రుల పట్ల ఎక్కువ శ్రద్ధ, ప్రేమతో ఉంటారు. అన్నిటికంటే వారు ప్రతీపనిలో ముందంజ వేస్తు న్యాయం చేస్తారు. దేశాభివృద్ధిలో, సమాజాభివృద్ధిలో కూడా తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తారు.

# లాస్ ఏంజెల్స్ దావాగ్నికాండ



2025 జనవరి 7 నుండి ప్రారంభమైన 'లాస్ ఏంజెల్స్ దావాగ్నికాండ' 24 మంది ప్రాణాలు కోల్పోవడానికి, అనేక భవనాలు ధ్వంసమవ్వడానికి, సుమారు రెండు లక్షల మంది వారి నివాసాల నుండి ఖాళీ చేయడం లేదా ఖాళీ చేయించమని హెచ్చరికలు అందుకోవడానికి కారణమైంది. బహుశా ఈ దావాగ్నిని మహాభారత ఇతిహాసంలోని ఖాండవ దహన కథతో సమీపంగా పోల్చవచ్చునేమో! ఖాండవ దహనం కథలో చోటుచేసుకున్న 'విధ్వంసం' సృష్టి ఆదిమధ్యాంతాలను ప్రతిబింబిస్తుంది. ద్వాపర యుగాంత ఆరంభానికి, కలియుగ మొదలుకాబోవడానికి సంకేతమని భావించవచ్చు. మహాకావ్యం మహాభారతంలో, ఖాండవ అరణ్యం భగవత్సరూపులుగా ప్రసిద్ధికెక్కిన శ్రీకృష్ణార్జున శక్తి-యుక్తులతో అగ్నికి ఆహుతైనట్లు వివరించడం జరిగింది. మానవుల అలక్ష్యం కారణానో, మెరుపుల దాటికో లేదా అగ్నిపర్వతాల ప్రభావం వల్లో, అడవులలో సంభవించి, అతి త్వరగా వ్యాపించే ఆధునిక దావాగ్నుల ప్రమాదాలలో ఒకటైన 'లాస్ ఏంజెల్స్ దావాగ్నికాండ' కూడా ఖాండవ దహన విధ్వంసంలాంటి ప్రభావాన్ని చూపించాయి. రెండింటిలోనూ 'అగ్ని (దేవత)శక్తి' మార్పుకు సంకేతం. లాస్ ఏంజెల్స్ అగ్నికాండలో హాలీవుడ్ ప్రముఖులు అంతోనీ హాప్కిన్స్, బిల్లీక్రిస్టల్, పారిస్ హిల్టన్, జెఫ్ బ్రిడ్జెస్, మండీ మూర్, మిలో వెంటిమిగ్లియా, టీనా నోల్స్ తదితరుల విలువ కట్టలేని గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి. చిత్ర పరిశ్రమకు ప్రీతిపాత్రమైన 'పసిఫిక్ ప్యాలిసేడ్' ప్రాంతంలో దావాగ్ని ఉధృతంగా కొనసాగింది. ప్యాలిసేడ్ ప్రాంతంలో 23,700 ఎకరాలు, ఈటన్ ప్రాంతంలో 14,100 ఎకరాల పైగా భూభాగం దగ్ధమైంది. 'ది డోర్స్' బ్యాండ్‌కు చెందిన ప్రముఖ గిటారిస్ట్ రాబీ క్రీగర్ తన బృందానికి హిట్ సాంగ్ 'లైట్ మై ఫైర్'ను రాసిన లాస్ ఏంజెల్స్ నివాసం కూడా అగ్నికి బలైంది. జెపాల్ గెట్టి మ్యూజియం, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం వంటి ప్రముఖ ప్రదేశాలు ఈ అగ్నిప్రమాదంలో నష్టపోయాయి. అడవి అగ్నిప్రమాదాలు సాధారణంగా ప్రకృతి లేదా మానవ తప్పిదాల వల్ల సంభవిస్తాయి. గ్లోబల్ వార్మింగ్ వల్ల ఉష్ణోగ్రతలు పెరగడం, దీర్ఘకాలిక వర్షాభావం వల్ల అడవులు అగ్నిప్రమాదానికి గురయ్యేలా మారడం, ఎండల వల్ల తేమ తగ్గడం, వేడి-పొడిబారిన గాలులు అగ్నిని వేగంగా వ్యాపింపజేయడం, మళ్లీ మళ్లీ చెలరేగే అగ్నిచినుకులతో కొత్త ప్రాంతాల్లో మంటలు రావడం, దట్టమైన అడవులు అగ్నితీవ్రతను పెంచడం, ప్రాణాంతకమైన కొన్ని అటవీ మొక్కలు, పర్వత ప్రాంతాలు మంటవ్యాప్తికి కారణమవుతాయి. దురదృష్టవశాత్తూ, కాలిఫోర్నియాలో ప్రతీఏటా వేసవి, శరదృతువులలో అగ్నిప్రమాదాలు సాధారణంగా సంభవించినప్పటికీ, వాతావరణ శాస్త్రవేత్తలు వాటిని ముందుగా అంచనా వేయడం సాధ్యపడడం లేదు. ఉపగ్రహాలు, డ్రోన్లు, అగ్ని ట్రాకింగ్ సాంకేతికతలు ఉన్నప్పటికీ, దావాగ్నిప్రమాదం ఏ సమయంలో, ఎక్కడ విస్తరిస్తుందో, ఎలా ముంచుకొస్తున్నదో ఖచ్చితంగా చెప్పడం కష్టమే. ఈసారి ప్రబల గాలులు అగ్నివేగాన్ని ఊహించలేనంతగా పెంచాయి. లాస్ ఏంజెల్స్ అగ్నిప్రమాదాన్ని నివారించేందుకు సమగ్ర చర్యలు అవసరం. అలాగే ఇప్పుడు సంభవించిన లాస్ ఏంజెల్స్ అగ్నిప్రమాదంలో 'సంక్షోభ నిర్వహణ' అత్యంత అవశ్యం. ఇదే జరుగుతున్నది ఇప్పుడక్కడ. లాస్ ఏంజెల్స్ అగ్నిప్రమాద నేపథ్యంలో 'రాష్ట్ర, ఫెడరల్ ప్రభుత్వ సంస్థలు' త్వరితగతిన స్పందించి 'తక్షణ అగ్నిమాపక చర్యలు' చేపట్టాయి. వేలాది మంది అగ్నిమాపక సిబ్బంది, ప్రత్యేక బృందాలతో కలిసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రంగంలోకి దిగారు. అత్యవసర పరిస్థితిని ప్రకటించడంతో పాటు, నేషనల్ గార్డ్‌ను మోహరించి, 'సరయిన సురక్షిత స్థలాలను' ఏర్పాటు చేశారు. సహాయక చర్యల్లో భాగంగా నిబద్ధతగల ఫెడరల్ అగ్నిమాపక సిబ్బంది విమానాలను కూడా రక్షణ చర్యలకు వినియోగించారు. అయితే, శతాబ్దం నాటి పాత పైపులైన్‌ల వల్ల నీటి కొరత తలెత్తింది. ఫైర్ హైడ్రెంట్లు నీటికొరత వల్ల వృథా కాగా, అగ్నిమాపక దళాలు ప్రధానంగా గగనతల నీటివర్షంపై ఆధారపడాల్సి వచ్చింది. సహాయ కేంద్రాలు అవసరమైన అన్ని తాత్కాలిక సదుపాయాలను కల్పించాయి. ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం 'తక్షణ ఖాళీ చేయించాల్సిన ఉత్తర్వులు' జారీ చేసింది. వైర్‌లెస్ ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్, సామాజిక మాధ్యమాలు, స్థానిక ప్రసార సంస్థలు సరైన సమయంలో క్షణ-క్షణం చోటుచేసుకున్నసమాచారాన్ని అందించేందుకు వినియోగించబడ్డాయి. కొత్త అగ్నిప్రమాదాలను నివారించేందుకు 'ముందస్తు విద్యుత్ సరఫరా నిలిపివేతలు' చేపట్టారు. కాలిఫోర్నియాను 'ప్రధాన విపత్తు ప్రాంతంగా ప్రకటించాలి' అనే అభ్యర్థనను ఫెడరల్ ప్రభుత్వం ఆమోదించింది. తద్వారా 'ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ' సహాయం అందుబాటులోకి వచ్చింది. 'నేషనల్ ఇంటర్ ఏజెన్సీ ఫైర్ సెంటర్ ' వివిధ రాష్ట్రాలలో అగ్నిమాపక చర్యలను సమన్వయం చేసింది. 'పర్యావరణ పరిరక్షణ సంస్థ ' వాయు నాణ్యతను పర్యవేక్షించింది. అయితే, అధిక కాలుష్యం, పొగ, బూడిద, లాస్ ఏంజెల్స్ అంతటా వ్యాపించి, ప్రజల్లో శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలకు దారి తీసింది. లాస్ ఏంజెల్స్, కాలిఫోర్నియాలో అగ్నిప్రమాద నివారణ, సహాయ కార్యక్రమాలు, పునరావాసంలో సామాజిక, స్వచ్ఛంద సంస్థలు కీలక భూమిక పోషించాయి. తక్షణ సాయంగా తిండి, నీరు, ఆశ్రయం కల్పించడం, మానసిక ఆరోగ్య సహాయాన్ని అందించడం, జంతు రక్షణ, పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నాయి. అయితే, పరిమిత వనరులు, సమాచార లోపాలు, సమగ్ర సమన్వయం లోపించడం వంటి సవాళ్లు ముందుకొచ్చాయి. 'అమెరికన్ రెడ్ క్రాస్, కాలిఫోర్నియా వాలంటీర్స్' వంటి స్వచ్ఛంద సంస్థలు అత్యవసర సహాయ సేవలను అందించాయి. ఈ నేపథ్యంలో మరొక్క మారు ఖాండవ దహనం, దాని విధ్వంసం ద్వారా సృష్టి ఆరంభ, అంతాలు చోటుచేసుకున్న వివరాలు ఆసక్తికరంగా వుంటాయి. అధిక సంఖ్యలో లక్షలాది జీవుల నివాసంగా ఉన్న ఖాండవ అరణ్యాన్ని, 'దానవుల శిల్పి మాయ' నివాసంగా ఉన్న దాన్ని, అర్జునుడు, శ్రీకృష్ణుడు 'అగ్నిదేవుడి' సహాయంతో సదుద్దేశంతో తగలబెట్టారు. అగ్నిదేవుడి ఆకలిని తీర్చేందుకు, ఆయన కోరికను నెరవేర్చేందుకు చేపట్టిన ఈ కార్యం యాదృచ్ఛిక ఘటన కాదు, దైవకల్పిత ఆదేశం. అరణ్యం నాశనమైనప్పటికీ, ఆ ప్రదేశంలో 'మయ నగరం' నిర్మితమైంది. దీనిని ఆధునిక విధ్వంస, పునర్నిర్మాణ సైకిల్‌తో పోల్చవచ్చు. అంటే ఒక వినాశనం ఎప్పటికైనా మరొక నూతన సృష్టికి మార్గం సుగమం చేస్తుంది. ఆధునిక అగ్ని ప్రమాదాలకు, ఖాండవ దహనానికి సారూప్యతలున్నాయి. కాలిఫోర్నియాలోని ఆధునిక అగ్ని ప్రమాదాలు సహజంగా లేదా మానవ అనాలోచన తప్పిదాలవల్ల సంభవించి విస్తృత స్థాయిలో నాశనానికి కారణమవుతాయి. ఖాండవ దహనంలో లాగా దేవతాప్రేరిత లేదా ప్రత్యేక ఉద్దేశాలు వీటికి నేపథ్యంలో లేకపోయినా, ఒకవేళ వున్నా తెలియకపోయినా, కొంతవరకు సామీప్య-సారూప్యతలు కనిపిస్తాయి. ఖాండవ దహనం లాగే, ఆధునిక అగ్ని ప్రమాదాలు అడవులను, వన్యప్రాణులను, మానవ నివాసాలను నాశనం చేయగల శక్తి కలవి. కానీ, దీర్ఘకాల పునరుద్ధరణకు ఆధ్యాత్మికతతో పాటు యథార్థవాద దృక్పథంతో విపత్తు నిర్వహణ చర్యలు సైతం అత్యంతమౌలికమైన అవసరం. 'ఆధ్యాత్మిక స్థైర్యం, శాస్త్రీయ చర్యల' సహజ సాంకేతిక, మానసిక కలయిక ద్వారా మాత్రమే బాధిత సమాజం పూర్తిగా కోలుకోవడమే కాక, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలను నివారించగలడం సాధ్యం. దావాగ్నులపై దీర్ఘకాలిక సమగ్ర పోరాటం చేయడం అంటే ఆధ్యాత్మిక మద్దతు, ప్రభుత్వ చర్యలు, సామాజిక భాగస్వామ్యం, పర్యావరణ స్థిరత్వాన్ని సమతుల్యంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయడమే! లాస్ ఏంజెల్స్‌లోని పాలిసేడ్స్ అగ్ని ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం తెలియరాలేదు. ప్రధాన కారణం మానవ ప్రమేయం కావచ్చని అధికారులు చెపుతున్నారు. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం, యువతీ యువకులకు ఆహ్లాదం కలిగించే 'స్కల్ రాక్' అనే ప్రదేశం దగ్గరిలో మొదలైంది. ఈటన్ అగ్ని ప్రమాదానికి పవర్ లైన్లలోని లోపాలని మరో కథనం. ఖాండవ దహనం ఒక దివ్య సంకల్పంగా పరిణమిస్తే, ఆధునిక అగ్నిప్రమాదాలు మానవ తప్పిదాలు, సహజ విపత్తుల రూపంలో సమాజాన్ని పరీక్షిస్తున్నాయి. ధైర్యం, సామూహిక ప్రేరణ, ఆధ్యాత్మిక విశ్వాసాలతో ఇలాంటి విపత్తుల ను అధిగమించవచ్చు. అగ్ని నిర్ఘాతం భవిష్యత్తును మార్చినా, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగడం మన చేతిలో ఉంది.